ఆరుసూత్రాల పథకంపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెద్దముడియం: రానున్న కాలంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించిన ఆరు సూత్రాల పథకంపైనే విస్తృత ప్రచారం చేస్తామని ఆ పార్టీ నాయకులు ఉత్తన్న, శ్రీకాంత్, సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయం సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన ఆరు సూత్రాల పథకానికి అధిక ప్రాధాన్యత నిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. విభజన అంశాలు నెరవేర్చడం అది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్న అంశం ప్రజలకు అర్థమైందన్నారు. ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామన్నారు. అలాగే రూ.3లక్షల వరకు రైతురుణ మాఫీ, రూ.500లకే వంట గ్యాస్ సిలెండరు ధర, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రూ.6వేల వరకు ఆర్థికసాయం తదితర పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. ఆరుసూత్రాల పథకంపై జిల్లా వ్యాప్తంగా మరింత అవగాహన కల్పిస్తామని వెల్లడించారు.

సీనియర్ సిటిజెన్ల రాయితీలను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సీనియర్ సిటిజెన్ల రాయితీలను పునరుద్ధరించాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60సంవత్సరాల పైబడిన పెద్దలకు అలాగే 55సంవత్సరాలు పైబడిన మహిలలకు రైలు ప్రయాణంలో 50శాతం, అలాగే జర్నలిస్టులకు 50శాతం రాయితీ ఉండేదన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని రద్దు చేశారన్నారు. కరోనాను సాకుగా చూపి వీటిని రద్దచేశారని, కరోనా నుంచి విముక్తి లభించిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తూ రాయితీలను రద్దు చేయడం దారుణమన్నారు. రైల్వేశాఖలో నష్టాలు వస్తున్నాయని, అందువల్ల రాయితీలు ఇవ్వలేని ఆశాఖ మంత్రి పార్లమెంటు సమావేశాలల్లో పేర్కొనడం దుర్మార్గమన్నారు. వీటిని తక్షణమే పునరుద్దరించాలని, లేదా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాయితీలను పునరుద్దరిస్తారి ఆయన వెల్లడించారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం

విశాలాంధ్ర-పెద్దముడియం: రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కె వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం లేదా సీమను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరిన వారలో తానొకరినన్నారు. సుమారు 8ఏళ్లుగా ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేపడుతున్నానన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి నుంచి ప్రధాన మంత్రి వరకు అనేక సందర్భాలల్లో లేఖను కూడా రాశానన్నారు. ఊపిరి ఉన్నంత వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరు సాగిస్తానన్నారు. అవసమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తానని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

వేపచెట్టు ఔషదగుణాలు సజీవంగా ఉండాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: వేపచెట్టు ఔసదగుణాలు సజీవంగా ఉండాలని స్వతంత్ర శాస్త్రవేత్త శివశంకర్ అన్నారు. ఆయన మాట్లాడు తూ ఇటీవల కాలంలో చాలా ప్రాంతాలల్లో వేపచెట్లు నిట్లనిలువునా ఎండుతున్నాయన్నారు. వేపచెట్టు సూక్ష్మజీవవాసినిగా అటు మానవ జాతికి ఇటు జంతు వృక్ష సంపదకు ఉపయోగపడుతోందన్నారు. కాలగ మనంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో వేపచెట్టు ప్రమాదస్థాయిని ఎదుర్కొంటుందన్నారు. లేత అకుల కొమ్మలపై ఒక కీటకం చేరి ఫిబ్రవరి, మార్చి నెలల్లో దాదాపు 50గుడ్లు పెడుతుందన్నారు. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన పరాన్నజీవి లేత ఆకుల రసాన్ని పీల్చేస్తాయని, ఇటువంటి సమయంలో చెట్లు ఎండిపోతాయన్నారు. శాస్త్రవేత్తల ప్రకా రం సస్యరక్షణ చర్యలు చేపడితే చెట్లు యధాస్థితికి వస్తాయని వెల్లడించారు.

దళితులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

విశాలాంధ్ర-బద్వేలు : బద్వేల్ తాలూ కాలో త్వరలో జరగ బోయే దళితులకు బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే సహించేది లేదని పడిగే వెంకటరమణ, ముండ్లపాడు పిచ్చయ్య హెచ్చరించారు. శుక్రవారం కడప జిల్లా బద్వేల్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో దళితులకు పట్టాలు ఇచ్చారే కానీ నీటి వసతి, ఆర్థిక స్తోమత లేక బంజరు భూములుగా ఉండుట సాకు సూపి ఆ భూములను పెత్తందారులు అధికారులతో లాలూచీపడి ఆన్లైన్ చేయించుకొని సొంతం చేసుకునే దానికి అసైన్మెంట్ కమిటీలో పెట్టి హక్కుదారులుగా పొందేటందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళితుల భూములు దళితులకే చెందాలని, అధికారులు అడ్డదారులు తొక్కి పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, న్యాయం జరిగేటంతవరకు ఉద్యమిస్తామని వారన్నారు. అసైన్మెంట్ జరిపే ముందు గ్రామ పంచాయతీల వారీగా నోటీసు బోర్డులో బంజర భూములను, అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా జాబితాను బహిర్గపరచాలని, వాళ్లకు దండోరా వేయించి తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శిఖామణి, దళిత నాయకులు ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పులివెందుల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ప్రాప్తిస్తుందని యోగా గురువు రామలింగారెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని అహోబి లాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా మానిసక రుగ్మతలు తొలగిపోతా యన్నారు. ప్రతి మనిషికి వ్యాయామంతోపాటు యోగా కూడా ఎంతో అవసరమన్నారు. షుగర్, బిపి వంటి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు కూడా యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వచ్చేనెల 3వ తేదీ వరకు యోగా తరగతులు నిర్వహిస్తామని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు క్యారం బోర్డ్‌ల వితరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని పుట్టపర్తి నారాయణచార్యుల శాఖ గ్రంథాలయం, రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం తమ తల్లి జింకా రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం క్యారం బోర్డులను విద్యార్థులకు బహుకరించారు. శుక్రవారం జరిగిన వేసవి శిక్షణ శిబిరాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను వృర్ధం కాకుండా ఈ శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని, పిల్లలు కథలు చదవడం, చెప్పడం, పద్యాలు, పాటలు, క్యారం బోర్డ్స్ వంటి వాటిని నేర్చుకోవడం వల్ల వారితో సృజనాత్మక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి గ్రంథాలయంలో తిరుపతమ్మ, రామేశ్వం బాలబాలికల గ్రంథాలయంలో ఇబ్రహీంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

27, 28న ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమ్మేళనాలు

విశాలాంధ్ర-కడప రూరల్ : కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు ఉద్యమ కార్యాచరణకు రూపొందిం చేందుకు కడపలో మే 27,28 తారీఖుల లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమ్మేళనాలను జయప్రదం చెయ్యండి కార్మికులకు ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. పిలుపు నిచ్చారు. కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి కార్మిక హక్కులు సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. శుక్రవారం కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీస్ లో కడప జిల్లా ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్దాకాలంగా అనేక పోరాటాలు, త్యాగాలు, చేసి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి, నాలుగు కార్మిక కోడ్స్ ను అమలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను నిర్వీర్యం చేయడం వల్ల కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, భేరా సారాలు జరిపే హక్కులన్నిటిని తుంగలో తొక్కేస్తుంది అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత పని ప్రదేశాల్లో రక్షణ సామాజిక భద్రత లాంటి హక్కులన్నిటిని నీరుగార్చేస్తుందన్నారు. ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు అన్నారు. కార్మికుల హక్కులు పరిరక్షణ కోసం కడపలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమ్మేళనాలు ఉద్యమ కార్యాచరణకు వేదిక కానున్నదని వారు అన్నారు. మే 27, 28 తారీకులలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి.బాదుల్లా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఉద్దె.మద్దిలేటి. మస్తాన్. కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్. ఏఐటీయూసీ నాయకులు మేరీ, మీనాక్షమ్మ, లక్ష్మీపార్వతి తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. వేసవి శిబిరాల కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ అధికారి కృష్ణకిశోర్‌రెడ్డి పర్యవేక్షణంలో నిర్వహించిన ఈ పోటీలకు సుమారు 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కథలు చెప్పించడం, పుస్తక పఠనం కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే నెల 11వతేదీ వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

లింగాలలో: గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని విజ్ఞానం తోనే వికాసం సాధ్యమవుతుందని లైబ్రేరియన్ జయమ్మ అన్నారు. వేసవి శిబిరాల కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయంలో విద్యార్థులకు శుక్రవారం బాలసాహిత్యం పుస్తకాల గురించి చిత్రలేఖనంపైన అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులతో యోగా తరగతులను నిర్వహించారు. కథలు చెప్పడం, పుస్తక పఠనం కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చేనెల 11వ తేదీ వరకు వేసవి శిబిరాలు నిర్వహిస్తారని, ఈ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

డాక్టర్ చొప్పా గంగిరెడ్డికి 'విద్యా శిరోమణి' అవార్డు ప్రధానం

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ చొప్పా గంగిరెడ్డి విద్యారంగంలో చేస్తున్న సేవలను గుర్తించి భారత గ్రామీణ అధ్యయనం మరియు పరిశోధన అకాడమి (అగ్రశ్రీ), తిరుపతి వారు 'విద్యా శిరోమణి' అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ అవార్డును వివిధ రంగాలలో ఎనలేని సేవ చేసిన వారికి బహూకరించే నీలం సంజీవ రెడ్డి స్టేట్ అవార్డ్స్ లో భాగంగా, విద్యారంగంలో ఎనలేని సేవ చేసినటువంటి డాక్టర్ చొప్పా గంగి రెడ్డి ని శుక్రవారం తిరుపతిలోని హొటల్ బ్లిస్ నందు జరిగిన నీలం సంజీవ రెడ్డి స్టేట్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే లక్ష్యంగా 1998వ సంవత్సరంలో అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టును నెలకొల్పిన నాటి నుంచి రెండున్నర దశాబ్దాలుగా ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో విద్యాసంస్థలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అందించి విద్యారంగంలో చేసిన అనేక సేవలకుగాను ఈ విద్యా శిరోమణి అవార్డు లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యా శిరోమణి అవార్డు ప్రధానం పట్ల అన్నమాచార్య విద్యాసంస్థల ట్రస్టు చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, డాక్టర్ డి స్వర్ణలత, డాక్టర్ డిజే సమతానాయుడు, డాక్టర్ బి జయరామిరెడ్డి, జి రమేష్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో డాక్టర్ గంగి రెడ్డి మరెన్నో సేవలు చేసి ఇంకెన్నో అవార్డులను అందుకోవాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

హజ్ యాత్రికులకు బాసటగా నిలిచిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కువైట్ హవెల్లీ ప్రాంతములో ఉన్న ఆర్.ఆర్. హొటల్ లో ఏర్పాటు చేసిన సమావేశములో గల్ఫ్ కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్., ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి దివంగత సీఎం వైఎస్ఆర్ అడుగు జాడల్లో నడుస్తూ ముస్లిం మైనారిటీ సోదరులకు బాసటగా నిలిచి హజ్ యాత్రికులకు ప్రతి ఒక్కరికి 83 వేలు మొత్తం 14 .51 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయడం హర్షణీయమని తెలుపుతూ హజ్ యాత్రికుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసికెళ్ళి సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషాకి ధన్యవాదాలు తెలిపారు. వైయస్ఆర్ సిపి కువైట్ మైనార్టీ నాయకులు లక్కీ అజీస్ మాట్లాడుతూ భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదని మైనారిటీ ముస్లిం సోదరులు అందరూ ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రముఖ ప్రారిశ్రామక వేత్త కరీం చెప్పలి, హబీబ్ చెప్పలి, షేక్ రహమతుల్లా, షా హుస్సేన్, షేక్ జాఫర్, అబూతురబ్, సజ్జాద్, ఇమ్రాన్, అబ్దుల్ అజీస్ వైయస్ఆర్ సిపి కువైట్ నాయకులు గోవిందు నాగరాజు, యం.వి. నరసారెడ్డి, నాయని మహేశ్వర్ రెడ్డి, మన్నూర్ చంద్ర శేఖర్‌రెడ్డి, రమణ యాదవ్, మర్రి కళ్యాణ్, నాగిరెడ్డి చంద్రారెడ్డి, పులపుత్తూర్ సురేష్ రెడ్డి,బి.యన్.సింహ, ఆడపూర్ ప్రసాద్, గజ్జల నరసారెడ్డి, అరవ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. వేసవిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పాలక వర్గం చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం 22వ వార్డు కౌన్సిలరు సికె లక్ష్మిభార్గవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వేసవి ముగిసే వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తామని కౌన్సిలర్లు వెల్లడించారు.

బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేరువ సూర్యవంశీ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో అసెంబ్లీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలే ష్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ఎండీ నజీర్ అహ్మద్‌లు హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ రాజీవ్ గాంధి విగ్రహానికి పూలమాలలు ప్రారంభించారు. అనంతరం నియోజికవర్గానికి సంబంధించిన యూత్ కాంగ్రెస్ నాయకులతో యూత్ జోడో బూత్ జోడో యొక్క ఆవశ్యకత గురించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూత్ జోడో బూత్ జోడో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో యువతే కీలక భూమిక పోషించబోతుందని అన్నారు. యువతకు రాజకీయ అవకాశాలు ఎక్కువగా ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ప్రతి బూత్‌లో ఐదు మందితో కూడిన కమిటీ వేయడం జరుగుతుందని అన్నారు. నియోజికవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్‌లో యూత్ కమిటీ ఏర్పాటుచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జీలాని బాష, నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మౌళాలి, ఫజల్ రెహమాన్, గౌస్, ఖలందర్, ప్రదీప్ పాల్గొన్నారు.

గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర - కమలాపురం : గ్రంధాలయం శాఖలో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా కమలాపురం గ్రంథాలయ శాఖ అధికారి ఎస్ నాగాంజలి దేవి ఆధ్వర్యంలో వేసవి సమ్మర్ క్యాంప్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపురం గ్రంథాల శాఖలోని పాఠంశ పుస్తకాలు నీతి కథలతో పాటు విద్యార్థులకు క్యారం బోర్డ్ క్రీడా పోటీలను నిర్వహించారు. అంతకుముందే ఆ గ్రంథాలయం శాఖ అధికారిని పుస్తకాల విలువ తెలిసినప్పుడు జీవితంలో స్థిరపడడానికి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని సి.ఎం చంద్రశేఖర్ రెడ్డి, రమేష్‌రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు నియోజికవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు సి.ఎం ఇందిరమ్మ, సురేష్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక లలిత సూపర్‌మార్కెట్ నందు తాడిపత్రిలోని సిఎంఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు మందులు ఉచితంగా అందచేస్తామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

డిగ్రీ కళాశాలల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపలోని హరిత టూరిజం హొటల్ మీటింగ్ హాల్లో గ్రేటర్ రాయలసీమలోని 5 జిల్లాలు అనంతపురం, కర్నూల్, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల నుండి దాదాపు 400 మంది పాల్గొన్నారు. రాష్ట్రాలోని పలు జిల్లాల నుండి కూడా అధ్యక్షులు, కార్యదర్శులు, అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా జిల్లా పరిషత్ నుండి ర్యాలీ ప్రారంబామైంది. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ వద్ద ప్రారంభమై కోటి రెడ్డి సర్కిల్ మీదుగా హరిత హొటల్ వద్దకు చేరుకుంది.. అనంతరం డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల తరుపున రాష్ట్రంలోని 10 అఫిలియేటెడ్ యూనివర్శిటీల పరిధిలో సుమారు 1,100 డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదవలేని ఎంతో మంది పేద విద్యార్థులకు తమ కళాశాలల ద్వారా విద్యను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వానికి ఎలాంటి భారము లేకుండా విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడం, ఉన్నత విద్యావంతులుగా, గ్రూప్ 1 ఉద్యోగులుగా, ఇంజనీరింగ్ విద్యకు ఏ మాత్రం తీసిపోని విధంగా తాము కళాశాలలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జీవో నంబరు 36కు అనుగుణంగా నూతన, అదనపు కోర్సులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.. ఈ జీవో ప్రకారం కొత్త కోర్సులు పొందాలంటే ప్రతి కళాశాలకు తప్పనిసరిగా యుజిసి 2 ఎఫ్, 12 బి, ఎన్ఏఏసి అనుమతి ఉండాలని నిబంధన పెట్టారని తెలిపారు. ఆవిధంగా అయినట్లయితే రాష్ట్రంలో ఏ కళాశాలకు కూడా కొత్త కోర్సు వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు. కనుక పాత కళాశాలకు ఈ నిబంధనలను, జీవో నెంబర్ 36 ను సవరించాలని కోరారు. డిగ్రిలో గత రెండు సంవత్సరాల నుంచి ఆన్ లైన్ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ఆన్ లైన్ అడ్మిషన్స్ ప్రక్రియ వల్ల అకాడమిక్ ఇయర్ ఆలస్యం అవుతుందని చెప్పారు. అందువలన డిగ్రీ విద్యార్థులు, కళాశాలలు విద్యాసంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక తప్పనిసరిగా డిగ్రీ ఆన్ లైన్ అడ్మిషన్స్ పై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. 2023-24 విద్యాసంవత్సరము నుంచి అయినా విద్యార్థులకు చెల్లించాల్సిన ఆర్‌పిఎఫ్ (జెవిడి) విద్యార్థి తల్లిఖాతాలో కాకుండా కళాశాల ప్రిన్సిపాల్ ఖాతాలో వేయాలని కోరారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి డిగ్రీ కాలేజ్ పర్మిషన్ అన్ని యూనివర్సిటీలకు కామన్ ఫీజు పెట్టాలి.. ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రతి విద్యా సంవత్సరం క్రమ్ పద్దతిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజ్ రెగ్యులర్ 2023-24 నుండి 2025-26 వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రివేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, కార్యదర్శి వెంకట శీను, జిల్లా కమిటీ సభ్యుల నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గుండారెడ్డి, కార్యదర్శి రమనాజీ, ట్రెజరర్ వెంకట రెడ్డి, గౌరవ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, అడ్వైసర్‌లు, సుబ్బారెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి,పలువురు కళాశాల కరెస్పాండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ వ్యవహరించిన తీరు సరికాదు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వివేకానందారెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణను ఎదుర్కుంటున్న ఎంపీ అవినాష్‌రెడ్డి తల్లి అనారో గ్యానికి గురి కావడంతో విచారణకు రేపు వస్తానని లాయర్ల ద్వారా సీబీఐకు సవాలుగా పంపిన అవినాష్ రెడ్డి తల్లిని చూసేందుకు పులివెందులకు వస్తుండగా సీబీఐ అధికారులు అవినాష్ రెడ్డిని వెంబడించడం సరికాదని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ అవినాష్ రెడ్డి తల్లి అస్వస్థతకు గురై పులివెందులలో ప్రాథ మిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు అంబులెన్సులో తరలిస్తుం డగా అవినాష్ రెడ్డి ఎదురై తల్లిని పరామర్శించి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లడంలో భాగంగా సీబీఐ వెంట పడటం ఏమిటని, ఇంత కఠినంగా వ్యవహరించడం సమంజసం కాదన్నా రు. తల్లికి బాగలేక ఒక్క రోజు సీబీఐని గడువు కోరాడని, చట్టం పట్ల ఎంతో గౌరవం ఉన్న వ్యక్తిగా 9సార్లు విచారణకు హాజర య్యారని గుర్తుచేశారు. సీబీఐ మానవీయ కోణంలో ఎందుకు ఆలోచించలేదని అన్నారు. 2సార్లు ఎంపీగా అయిన వ్యక్తి పట్ల సీబీఐ ప్రవర్తించే తీరు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఒక ప్రక్క తండ్రి జైలులో, మరో పక్క తల్లి అనారోగ్యంతో అస్వస్థతకు గురైతే విచారణ ఈరోజు కాకపోతే మరోరోజు విచారణకు హాజరౌతానని అవినాష్ రెడ్డి వారి లాయర్ల ద్వారా సమాచారాన్ని సీబీఐకి పంపారన్నారు. ఏదిఏమైన వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని, వివేకా హత్యను ఏ విధంగా ఉపయోగిం చుకొని రానున్న ఎన్నికల్లో ఓట్లు సంపాదించుకోవాలను కోవడం చంద్రబాబుకే చెల్లు అని, రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి పాల్గొన్నారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా కలీమ్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్ అబ్దుల్ కలీమ్ ను ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏఎండి ఇంతియాజ్ జారీ చేసిన ఉత్తర్వులను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా వైసీపీ నాయకు డు అబ్దుల్ కలీమ్ కు అందజేశారు. మూడుదశాబ్దాలకు పైగా పాత్రికేయుడిగా పనిచేసిన కలీమ్ తండ్రి అబ్దుల్ జలీల్ సాహెబ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడిగా, వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ గాను పదవులను అధిష్టించి జిల్లా రాజకీయాల్లో మైనారిటీ ముఖ్య నేతగా పేరొందారు. కలీమ్ గతంలో నాలుగు పర్యాయాలు జిల్లా టెలికాం సలహా సంఘం సభ్యుడిగా పని చేశారు. రాజంపేట ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి , ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డిల ప్రత్యేక చొరవతో రాజకీయ నేపథ్యం కలిగిన వైసీపీ నాయకుడు కలీమ్ ను రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా నియమించారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే మైనారిటీలకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితుడైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి , మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ సాహిత్యం , భాషాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని , ఉర్దూ అకాడమీ ద్వారా విద్యార్థులు, యువతకు కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ , తదితర కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూటా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, ఫయాజ్ మౌలానా, సాదిక్, సమీ, ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టె రైతులకు 50శాతం సబ్సిడీతో పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా రైతులకు 50శాతం సబ్సిడీతో పచ్చిరొట్టెలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కావలసిన రైతులు రైతుభరోసా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్, పట్టాదారు పాసుబుక్, మొబైల్ నెంబర్ ద్వారా నమోదు చేయించుకొని పచ్చిరొట్టెలు పొందవచ్చు అన్నారు. ఎరువులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో రైతులకు అందించేందుకు సిద్ధం చేసిందని జీలుగలు, పూర్తి వారి 7900 సబ్సిడీతో రైతు క్వింటాకు రూ.3950 చెల్లించాలని, జనుములు పూర్తి ధరవి సబ్సిడీతో రూ.8400 అయితే రైతు చెల్లించే ధర రూ.4200అని, పిల్లి పెసర ధఱ రూ.9700 సబ్సిడీతో రూ.4850 చెల్లించాలని అన్నారు.

సమ్మర్‌క్యాంపులో విద్యార్థులకు ఆటపాటలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శాఖా గ్రంధాలయం నందు శుక్రవారం సమ్మర్ క్యాంప్ లో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పుస్తక పఠనం, కథలు చెప్పించారు. పాటలు పాడిం చారు. హిందీ ఉపాధ్యాయులు ఫయాజ్‌వల్లి హిందీ వ్యాకరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించా రు. విద్యార్థు లకు తెలుగులో డిక్టేషన్ పెట్టారు. ఆటలలో భాగంగా క్యారమ్స్ మ్యూజికల్ చైర్స్, కబడ్డీ మొదలగు ఆటలు ఆడించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు ఎం. సుధాకర్ తెలిపారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆరోగ్యమే మహా భాగ్యం, ఆరోగ్యంగా ఉంటే మనం ఆర్థికంగా బాగుంటాము ఆరోగ్య పరంగా బాగుంటాము, కుటుంబ పరంగా బాగుంటాము అన్ని విధాలా ఆరోగ్యం ముఖ్యమని ఒంటిమిట్ట మండల టీడీపీ నాయకుడు మాజీ సర్పంచ్ మామిళ్ల శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండ మాచుపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గాలివీటి వివేకానందరెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ లివింగ్ డయాగ్నస్టిక్ వారి ఆధ్వర్యంలో ఒంటమిట్ట మండలం లోని కొండమాచుపల్లె గ్రామంలో ఎస్‌బిఆర్ఎస్ జూనియర్ కాలేజీలో ఉచిత మెడికల్ మెగా క్యాంపు నిర్వహించారు. కొండ మాచుపల్లె గ్రామ ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. అన్ని రకాల పరీక్షలు చేయా లంటే రూ. 2వేల వరకు అవుతుందని పేదలకు ఇది మంచి అవకాశమని మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



పేదలను రుణగ్రస్థులను చేసిందే చంద్రబాబు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదలకు అపార్ట్‌మెంట్ పద్ధతిలో ఇళ్లు ఇచ్చి పేదలను రుణగ్రస్థులను చేసింది చంద్రబాబునాయుడే అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. బడుగు, బలహీనవర్గాలను కించపరిచే విధంగా సెంటు భూమిలో శవం పూడ్చడానికి సరిపోతుందని చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పాల నలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. 14సం వత్సరాల పాలనలో బడుగు, బలహీనవర్గాల గురించి అలోచన చేయలేదన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని 31లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి 17500జగనన్నా కాలనీలలో ఇళ్లు నిర్మిస్తుంటే సెంటు స్థలం శవం పూడ్చడానికి అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ పేద ప్రజలను కించపరిచే విధంగా ప్రతిపక్ష నేత మాటలు ఉన్నాయన్నారు. సెంటు స్థలం ఇవ్వడం ఇళ్లు కట్టించి పేదలకు సొంత ఇంటి కళ నెరవేరు స్తుంటే చంద్రబాబు మాటలు పేదలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. జింకా విజయలక్ష్మి, కోనేటిసునందలు మాట్లాడుతూ చంద్రబాబు మాటలు పేదలను కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. పేదలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. అటవిశాఖ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, వెలవలి నారాయణ రెడ్డి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరూ చైతన్యవంతమైతే అవినీతి నిర్మూలన సాధ్యం

విశాలాంధ్ర-పెద్దముడియం: సమాజంలో ప్రతి ఒక్కరూ చైతన్యవంతమైతే అవినీతి నిర్మూలన సాధ్యమని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పి కిశోర్ వెల్లడించారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వేళ్లూనుకునిపోయిన అవినీతి, అక్రమాలను అరికట్టాలంటే అందరూ దృడసంకల్పంతో ముందుకురావాలన్నారు. ప్రభుత్వ అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకోవడం మానుకోవాలన్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నేపధ్యంలో భారత్ ఆర్థిక పురోగతి సాధించినప్పటికీ అవినీతి విషయంలో ఇంకా మెరుగుపడాల్సిన ఉందన్నారు. అవినీతి నిరోధకశాఖ వందశాతం సమర్థ వంతంగా పనిచేయడానికి ప్రతి పౌరుడు సహకరించాలన్నారు.

విలేజ్‌క్లినిక్‌లో అవకాశం ఇవ్వాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: వైసీపీ ప్రభుత్వంలో ఆర్ఎంపిలకు విలేజ్‌క్లినిక్‌లో అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్ కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీనకాలం నుంచి ఆర్ఎంపి వైద్యులు గ్రామీణ ప్రాంతాలల్లో వైద్యసవలందిస్తున్నారన్నారు. తాము కూడా ప్రాక్టీస్ ప్రారంభించే ముందు వైద్యనిపుణులు పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ పొందుతామన్నారు. ఇదే విషయమై వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో ఆర్ఎంపి వైద్యుల సమస్యలను తీసుకెళ్లామన్నారు. తమకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తే మరిన్ని వైద్యసేవలందిస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే తప్పకుండా ఆర్ఎంపి వైద్యుల సేవలు వినియోగిచుంటామని, విలేజ్‌క్లినిక్‌లో అవకాశం కల్పిస్తామని హామీనిచ్చారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత హామీ అమలుచేయకపోవడం బాధిస్తోందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి తమకు విలేజ్‌క్లినిక్‌లో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

అసైన్డ్ భూములను ఆక్రమించడం నేరం

విశాలాంధ్ర-పెద్దముడియం: అసైన్డ్ భూములను ఆక్రమించడం పిఒటి చట్టం 1977 రపకారం చట్టరీత్యా నేరమని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యకుడు పైడిపల్లి కిశోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పిఆర్‌టి యాక్టు ద్వారా మన భూములను వేరొకరు మార్పులు చేసుకునే వ్యక్తులపై ఆర్‌టిఏ చట్టం ప్రయోగించి న్యాయం పొందవచ్చన్నారు. కొంత మంది అధికారులు కూడా వివిధ రకాల ప్రలోబాలకు లోబడి ఫైళ్లను తారుమారు చేస్తుంటారని, ఆర్‌టిఏ యాక్టును భూయజమానులు ఉపయోగించుకోవచ్చన్నారు. కావున అసైన్డ్ భూముల జోలికి వస్తే పిఒటి చట్టం ప్రయోగించవచ్చని, అవినీతికి పాల్పడి ఉంటే జైలుశిక్షణ కూడా ఉంటుందని తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి సర్పంచులే కీలకం

విశాలాంధ్ర-పెద్దముడియం: గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులే కీలకమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి ముఖ్యమంత్రికి ఎంతో హోదా ఉంటుందో అదే హోదా గ్రామ పంచాయతీ సర్పంచుకు ఉంటుందన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు మంతల పరిషత్తుల , జిల్లాల్ల పరిషత్తులకి రాజ్యంగ ప్రతిపత్తి కల్పించిందన్నారు. కానీ జగన్ పాలనలో దరదృష్టవశాత్తు సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన రూ.8660 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించిందని ఆరోపించారు. నిధులు లేనికారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాబిన్నమైందన్నారు. దారి మళ్లించిన నిధులను గ్రామ పంచాయతీ ఖాతాలో జమచేయాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

ప్రత్యేకహోదాతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-పెద్దముడియం: ఏపీకి ప్రత్యేకహోదా వస్తే రాష్ట్రం లభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్నలు పేర్కొన్నారు. బిజెపి అధికారం చేపట్టి 8ఏళ్లు పూర్తికావస్తున్నా విభజన అంశాలు ఇంత వరకు నెరవేరలేదన్నారు. విభజన సందర్బంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణం బాధ్యత, కడపకు ఉక్కుపరిశ్రమ, విశాఖ-చెనైక్న పారిశ్రామిక కారిడార్‌తో పాటు మరిన్ని అంశాలు చట్టంలో రూపొందించారన్నారు. విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి, వైసిపి రెండుపార్టీలు కూడా విభజన అంశాలపై ఒత్తిడి తీసుకురాకపోవడం దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఆ దిశగా రాబోవు ఎన్నికల్లో అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పెద్దముడియం : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో 2023-24 సంవత్సరానికి అర్హులైన వి ద్యార్థులు ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ నవరూప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, సివిల్, మోటర్ మెకా నిక్, డీజల్ మెకానిక్, వెల్డర్ కోర్సులలో ఖాళీగా ఉన్నాయని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీ ర్ణులైన వారితోపాటు ఫెయిల్ అయిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అభ్యర్థులు జూన్ 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్, ఎస్ఎస్సీ, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 ఫొటోలతో రావాలన్నారు.

గురుకులం ప్రవేశపరీక్షకు హాల్‌టికెట్లు సిద్ధం

విశాలాంధ్ర-పెద్దముడియం : గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 20న ప్రవేశపరీక్ష జరుగనున్నట్లు మైలవరం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశపరీక్షకు సంబంధించిన హాల్‌టిక్కెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు ఐడి నెంబర్ లేదా పుట్టిన తేదీ అధారంగా సంబంధింత వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ఇంటి వద్ద ఉంటూ ఉద్యోగాలు చేస్తూ రోజుకు రూ. వేలల్లో సంపాదించండి...అంటూ వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి అన్బురాజన్ తెలిపారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయకులైన వారిని మాయమాటలతో మభ్యపెడుతూ మెసేజ్ లింక్ తో ఉన్న నకిలీ వెబ్ సైట్ ల పేరు చెబుతూ యూట్యూబ్ లో యాడ్స్ ప్రమోషన్ చేస్తే భారీగా కమిషన్ ఇస్తామని ఆశచూపి మోసాలకు తెగబడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్.పి తెలిపారు. ఇందుకు కొంత పెట్టుబడి పెట్టాలంటూ మాయ మాటలతో ఆశ చూపి ఇన్ కంట్యాక్స్, ప్రోసెసింగ్ చార్జిలపేరిట రూ.లక్షలకు లక్షలు కొల్లగొడుతున్నారని ఎస్.పి వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని జిల్లా ఎస్.పి సూచించారు. బ్యాంక్ ఖాతాతో పాటు ఇతర విలువైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరితో షేర్ చేయవద్దని జిల్లా ఎస్.పి అన్బురాజన్ తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఇటీవలి కాలంలో చేస్తున్న మోసాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు.

మీడియాపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-చెన్నూరు : పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా మీడియా ప్రతినిధులపై ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెన్నూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న రిపోర్టర్, కెమెరామెన్‌ను రాయలేని పదజాలంతో దుర్భాషలాడుతూ తీవ్రంగా గాయపరిచారని వారి కెమెరా లాక్కొని వాటిని పగులకొట్టి వారు వేసుకువచ్చిన వాహనాల అద్దాలు పగులకొట్టడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.మీడియాపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరెడ్డి శివారెడ్డి, షబ్బీర్, మల్లికార్జునరెడ్డి, మంజూర్ హుసేన్, టౌన్ కన్వీనర్ ఆకుల చలపతి, బాలకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో అభివృద్ధికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

విశాలాంధ్ర-సిద్దవటం : ఉప్పరపల్లి గ్రామంలో జగనన్న కాలనీలో అభివృద్ధికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నందు వైయస్సార్ జగనన్న కాలనీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం రాజంపేట ఎంఎల్ఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాలనీలో సౌకర్యాలు కోసం ప్రజల చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టించకుండా ప్రభుత్వం ద్వారా రూ. 14 లక్షల రూపాయలు మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్రావు, ఉప్పరపల్లి సర్పంచ్ మేరువ బాలాజీ, మండల ఉపాధ్యక్షురాలు మేరువ మల్లేశ్వరి, బీసీ నాయకులు ఈశ్వరయ్య, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, వైసీపీ నాయకులు కనపర్తి సుబ్బారెడ్డి, మాధవరం 1,2,3 వార్డు సర్పంచ్ చేపూరి ఓబయ్య, మాధవరం -1,2 ఎంపీటీసీలు లక్ష్మి రెడ్డి, డేరంగుల శివయ్య, బొగ్గిడివారిపల్లి ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, తుర్రా ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, రావుల సుబ్బారెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, కొత్తమద్ది ప్రదీప్ సాగర్, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నాం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీబీఐ విచారణకు హాజరు కాకుండా కుంటి సాకులు చెప్పి పారిపోతున్న అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఏబీఎన్ ప్రతినిధులపై వైసీపీ రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియ జేస్తున్న పత్రికలపై జగన్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మండి పడ్డారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

ఎంపీ వైఎస్ అవినాష్‌పై సీబీఐ తీరు బాధాకరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం నందు వైసీపీ జిల్లా అధ్యక్షులు కడప నగర మేయర్ సురేష్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ పట్ల సీబీఐ అధికారుల తీరు బాధాకరమన్నారు. గత నాలుగేళ్లుగా విచారణకు సహకరిస్తున్న వేధించడం శోచనీయమ న్నారు. దొంగను వెంబడించినట్లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు వెంటాడటం ఏంటని ప్రశ్నించారు. ఎంపీ విచారణకు వెళ్తూ మార్గ మధ్యలో తల్లికి బాగాలేదు అని సమా చారం రావడంతో వెనక్కి బయల్దేరాడు..కన్న తల్లికి బాగాలేదు అని వస్తున్న కనికరం లేకపోవడం బాధాకరమన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని ఎంపీ ఎన్నోసార్లు వేడుకున్నారు. నిందితులను అప్రూవర్‌గా మార్చి విచారణ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తన తండ్రిని ఒకపక్క జైలులో పెట్టారు.. మరో పక్క తల్లికి బాగాలేదు అని విచారణకు వెళ్లకపోతే తల్లిని చూడటానికి వీలు లేదు అనడం ఏంటన్నారు. తల్లి కన్న ఎవరు ముఖ్యం కాదు.. తల్లి దగ్గర ఎవరు లేరు... తానే ఉండి చూసుకో వాలని పులివెందుల కి బయల్దేరి వచ్చాడని సీబీఐ అధికారులు ఒకరికి తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు మల్లికార్జున, సూర్య నారాయణ, నాయకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలపై చంద్రబాబుకు చిన్నచూపెందుకో..

విశాలాంధ్ర-పులివెందుల: పేదలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అంత చిన్నచూపెం దుకని కో ఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు సూరి, కృష్ణమూర్తి, చిన్నశశికళ, మాజీ కౌన్సిలరు చలపతి, నాగరాజు, మోటా రాజశేఖర్, డేనియల్, టెంకాయల రాములు ప్రశ్నించారు. పులివెందుల పట్ట ణంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని విశాఖ పర్యటన సందర్బంగా సభకు జనం నుంచి స్పందనలేదనే అక్కసుతో పేదలను కించపరస్తూ వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు సహనం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి ప్రేలాపనలు చేయడం తగదని హెచ్చరించారు. పేదల స్థలాన్ని సమాధితో పోల్చడం దుర్మార్గమన్నారు. ఇదేనా పేదలపై ప్రేమ అని వారు ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఇచ్చిన స్థలం కంటే వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలమే ఎక్కువగా ఉందన్న సంగతి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ 2022-23 సంవత్సరంలో ఇళ్ల నిర్మాణాలకు రూ.10200కోట్లు ఖర్చుచేయగా, మరో రూ.15810కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సామాజిక న్యాయం అనడానికి సీఎం జగన్ నిలువెత్తు దర్పణమన్నారు. అభివృద్ధిని సూచి అది కూడా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు.

నీతినిజాయితీకి నిలుటద్దం నీలం సంజీవరెడ్డి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: నీతి నిజాయితీకి నీలం సంజీవ రెడ్డి నిలువుటద్దం వంటి వారని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నీలం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిక్కమైన నీలమొక్కలు చాలు - తలుకుబెలుకు రాళ్లు తట్టెడేల అన్న వేమన చాటు పద్యాన్ని నీలం సంజీవరెడ్డి నిజంచేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, క్విట్ ఇండియా ఉద్యమనేతగా నాలుగేళ్లు జైలుజీవిత గడిపారన్నారు. రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా, లోక్‌సభ స్పీకరుగా రాష్ట్రపతి పదవులు ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయ న్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, వెంకటేశ్వర విద్యాలయం సంజీవరెడ్డికి మానసపుత్రికలు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, శివయ్య, వేమయ్య, నాగార్జున, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఔషదగుణాల సిరి.. ఉసిరి

విశాలాంధ్ర-పెద్దముడియం: ఉసిరిని ఔషదగుణాల సిరి అని పిలుస్తారు. ఉసిరి కాయలు ఆరోగ్యానికి దివ్యఔషదంగా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇవి శీతలకాలంలో మాత్రమే మార్కెట్‌లో లభిస్తాయన్నారు. ముఖ్యంగా బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులకు కూడా ఈ ఉసిరికాయలు ఎంతో ఉపకరిస్తాయి. వీటిని పచ్చళ్ల రూపంలో కొంతకాలం పాటు ఆరగిస్తారు. వగురుగా ఉంటాయని, మంచి పోషక విలుకులు కూడా ఉంటాయని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. వ్యవసాయరంగంలో వీటిని వనాలు సాగుచేసి పండిస్తారు. ఇంటి ఆవరణం లేదా పెరటిభాగంలో కూడా ఉసిరి చెట్లును పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ఉసిరికాయలను చూర్ణంచేసుకుని పరగడుపునే తాగడం వల్ల షుగర్‌ను కంటోల్ చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. బహుళ ప్రయోజనాలున్న ఉసిరి చెట్లను కాపాడుకుందాం.

హజ్ యాత్రకు అదనపు సాయంపై కృతజ్ఞతలు తెలిపిన ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా హర్షం వ్యక్తం చేశారు. మైనారిటీల హజ్ యాత్రకు అదనపు సాయం అందిస్తూ ఏపీ సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం దుబాయ్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపముఖ్యమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి విజయవాడ ఎంబార్గేషన్ ద్వారా ఒక్కొక్కరికి 80 వేల రూపాయలు అదనపు ధరను సెంట్రల్ హజ్ కమిటీ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఇతర అధికారులను తనతో పాటు ఎంపీ మిథున్ రెడ్డిలు కలిశామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ముఖ్య మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోవడంతో... వెంటనే స్పందించిన ముఖ్య మంత్రి ముస్లిమ్ సోదరులపై అదనపు భారం పడకుండా 80 వేల రూపాయల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 14.15 కోట్ల రూపాయలను విడుదల చేసి ముస్లిం సోదరుల పక్షపాతిగా మరోసారి సీఎం రుజువు చేశారన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ భూ అబ్దుల్లా, యువ నేత షేక్ ఉమైర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర-పెద్దముడియం : స్థానిక ప్రభుత్వ గ్రంథాల యంలో వేసవి సెలవుల్లో భాగంగా ఉచిత కంప్యూటర్ శిక్షణను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథా లయాధికారి జింకా చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఆయన మాట్లాడుతూ వేసవి క్యాంపులో భాగంగా ఈనెల 19వ తేదీ నుంచి గ్రంథాలయంలో కంప్యూటర్ శిక్షణను 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించనున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



విశాలాంధ్ర- వల్లూరు : తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటు వ్యాధులు ప్రబలకుం డా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తోల గంగన్నపల్లి తెరిసానగర్ నందు డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్ పనింద్రతో కలిసి ప్రతి ఇల్లు తిరిగి నీటి, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేశారు. గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ లార్వా సర్వేని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు పలుచోట్ల నీరు డ్రెయినేజీ సరిగా లేని చోట్ల నిలిచిపోయి ఉందన్నారు. దాంతో దోమల ఉత్పత్తి పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఎవరికైనా అనారోగ్యం కలిగితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి అందుకు తగిన మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ వెంకటరెడ్డి, సిహెచ్ఓ వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, ఎంపిహెచ్‌సిఓ ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య, సూపర్వైజర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి సీతారామన్ వ్యాఖ్యలు దారుణం

విశాలాంధ్ర-పెద్దముడియం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో 14వ ఆర్థిక సంఘం సిఫారసుల కారణంగా హోదా ఇచ్చేది లేదంటూ కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలు దారుణమని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హోదా విషయంలో మిగతా రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను పోల్చడం సరికాదన్నారు. 2014 ఫిబ్రవరి 20వ తేదీన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఏపీకి ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా పార్లమెంటులో ప్రకటించారన్నారు. ఏ రాష్ట్రాలకు ఆ విధంగా ప్రకటన చేయలేదన్నారు. విభజన సందర్బంగా ఏపీకి ఐదేళ్లు ప్రత్యేకహోదా ఇవ్వాలని పార్లమెంటులో తీర్మానం చేసిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. కానీ ఆర్థికసంఘం సాకుతో ఏపీకి ప్రత్యేకహోదా ముడిపెట్టడం సరికాదని వెల్లడించారు.

ఉపాధి కూలీలకు 250 రోజులు పని కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనిచేసే కూలీలకు 300 రూపాయలు తగ్గకుండా ఇవ్వాలని అలాగే 250 రోజులు పని కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పేర్కొన్నారు. బుధవారం తిప్పనపల్లె సమీపంలో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పని ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ ఈనెల 15 16 తేదీలలో సిపిఐ బద్వేల్ మండల సమితి తలపెట్టిన రెండు రోజుల పర్యటనకు అధికారులలో చలనం వచ్చిందని ఏపీవో మల్లేశ్వర్ రెడ్డి స్పందించి ఫీల్డ్ కు వచ్చి బద్వేల్ మండలంలో కూలీలు పని చేసే ప్రదేశంలో నీడ కోసం పరదా, ఓవరాస్, మెడికల్ కిట్లు, త్రాగునీరు ఏర్పాటు చేయించడం శుభ పరిణామమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ బద్వేలు మండల కార్యదర్శి ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు మూడు సెంట్లు ఇచ్చి ఆదుకోవాలి

విశాలాంధ్ర-అట్లూరు : విభిన్న ప్రతిభావంతులకు రాజకీయాల్లో రిజర్వేషన్ లేదు. అలాగే సబ్సిడీ రుణాలు వికలాంగులకు సరిగా అందడం లేదు. అని సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వికలాంగులకు స్పెషల్ కేటగిరీలు ఎక్కడ కూడా ఏర్పాటు చేయడం జరగడం లేదు. అన్నా కాలనీలు అని కాలనీల మీద కాలనీలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది కానీ విభిన్న ప్రతిభావంతులకు మాత్రం ఒక్క ఫ్లాట్ కూడా కేటాయించలేదు. వికలాంగులలో నిరుద్యోగులు చాలామంది ఉన్నారు వారికి సరైన ఉద్యోగ అవకాశాలు అందడం లేదు . నిరుద్యోగ వికలాంగులకు నిరుద్యోగ భృతి కానీ ఉద్యోగ అవకాశాలు కానీ వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. వ్యాపార రీత్యా వికలాంగులకు సబ్సిడీ రుణాలు వెంటనే స్పెషల్ కేటగిరీల కింద వారికి అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రభుత్వం ఈ విధంగా ఉద్యోగ ఉపాధి కార్యక్రమాలు విరివిగా అమలు చేయాలి. వికలాంగులకు మంజూరు చేసిన ప్రభుత్వ వాహనాలు అందరికీ అందలేదు. ఒక్కొక్క నియోజకవర్గంలో 10 వాహనాలు మాత్రమే మంజూరు చేయడం జరిగింది.

ఫ్యామిలీ ఫిజియున్ కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గుట్ట కింద అప్పాయ్య పల్లె గ్రామంలో శుక్రవారం ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జాబిల్లి ప్రసన్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ ఖాదరవల్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో 35 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తిని సుగర్ (డయాబెటిక్స్) ఐబీపీ తదితర చికిత్సలను గురించి పరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా మందులు పంపిణీ చేసి తగు సూచన లు సలహాలు అందించారు గర్భవతి బాలింతలు అందుతున్న సేవలపై విచారిం చారు. హెల్త్ సూపర్వైజర్లు అన్ని కార్యక్రమాలను పరిరక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రతి శుక్రవారం డేటు డేట్ కార్యక్రమాన్ని పరిశీల చేస్తామ న్నారు. అంతకుముందే జిల్లా అధికారి ఆ గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మలేరియా అధికారి కెఎస్ వి ప్రసాద్ ఆరోగ్య విస్తీర్ణ అధికారి కే వెంకటరత్నం ఆరోగ్యం అధికారిని యశోదమ్మ సంబంధిత సూపర్వైజర్లు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేయని బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పని చేయలేకపోవడంతో వినియోగదారులు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వ కార్యాలయం నుండి బ్యాంకులకు నెట్‌వర్క్ పని చేయకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో అధికంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఎక్కువశాతం వాడుతున్నారు. వారానికి ఒకసారి ఇలా సిగ్నల్ కట్ కావడంతో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ నుండి ప్రైవేటు నెట్‌వర్క్‌కు వేల్లేందుకు ఆలోచిస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతున్నాయని, ఎక్కువ శాతం బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుండి వస్తుంటారు. వారు కూడ చాలా ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. ఈ సమస్యను పట్టించుకునే అధికారి లేకపోవడంతో సమాచారం ఇచ్చేందుకు కార్యాలయానికి వెళ్లిన అక్కడ తాళాలు వేయడంతో తిరిగి వెనుతిరిగి వస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న అధికారి తన పదవి కాలం ముగియడంతో, ఇప్పుడు ఏ అధికారి లేకపోవడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 03/ఇఇ/ఆర్‌ఐసి/ కెడిపి/ 2023-24 తేది: 19-05-2023

వైఎస్ఆర్ జిల్లా యందు 89.64 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 10 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 22.05.2023 టెండరు స్వీకరణకు చివరి తేది:25.05.2023 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- **కార్యనిర్వహక ఇంజనీర్, కడప డివిజన్, కడప**

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



వాలంటీర్ల సేవలు అభినందనీయం : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వాలంటీర్ల సేవలు అభినంద నీయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్ లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించిన మూడవ ఏడాది వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు ప్రసార మాధ్యమాల ద్వారా తిలకించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా మూడవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు. జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వివక్ష ,అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు. ఇంటింటి సర్వే, పెన్షన్ల పంపిణీ, యాప్ ల వినియోగం, నవరత్నాల అమలులో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ,పెన్షన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు మంజూరులలో వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పురస్కారాలు తో వాలంటీర్లు స్పూర్తిగా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు: ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లని జిల్లా కలెక్టర్ గిరీష తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించి ప్రజలకు మరింత దగ్గర కావాలని వాలంటీర్లకు సూచించారు. సేవా వజ్ర,రత్న అవార్డులు రానివారు నిరుత్సాహ పడొద్దన్నారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరుగుచున్న గ్రీవెన్ సెల్ లో ప్రస్తుతం అధికంగా భూ సమస్యలుపై అర్జీలు వస్తున్నాయని, గతంలో అయితే పెన్షన్లు, రేషన్ కార్డులు,సంక్షేమ పథకాలు అందలేదని ఎక్కువగా ఫిర్యాదులు వచ్చేవని, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు రావడంతో ఇప్పుడు ఈ ఫిర్యాదులు రావడం అతి తక్కువ అని, సాంకేతిక సమస్యల కారణంగా పథకాలు రానివారు వస్తుంటారని, అర్హత ఉంటే పథకాలను ప్రభుత్వమే లబ్ధిదారుల ఇళ్లకు అందిస్తోందన్నారు. ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రదానం చేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, జెడ్ పి డిప్యూటీ సి ఈ ఓ రమణా రెడ్డి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్,మైనారిటీ సీనియర్ నాయకులు అలీ నవాజ్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, గౌస్ ఖాన్, అల్తాఫ్, జానం రవీంద్ర యాదవ్, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి,జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యుడు నవరంగ్ నిస్సార్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, అబ్బుతుల్లా ఖాన్, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర - రామాపురం : పుస్తక పఠనం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందడమే కాకుండా కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం ఎంతైనా ఉంటుందని రామాపురం గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన దృశ్య వారి సమయం వృథా కాకుండా ఉండేందుకు స్థానికంగా ఉన్న గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని ప్రతి రోజు వారికి అవసరమైన పుస్తకాలు చదువుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. గ్రంథాలయంలో విద్యార్థులకు చిన్న పిల్లలకు పనికివచ్చే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని అంతే కాకుండా పేపర్లు మ్యాగజైన్లు చదువుకొని రోజు వారి విషయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.

ఆదర్శ కళాశాల ఇంటర్మీడియట్‌కు ప్రవేశాలు

విశాలాంధ్ర -రామాపురం : మండలంలోని ఆదర్శ కళాశాల ఇంటర్మీడియట్ విద్యకొరకు 2023-2024 విద్యా సంవత్సరమునకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో విద్యార్థుల ప్రవేశము కొరకై ఆన్‌లైన్ ద్వార ఎంపీసీ బైపీసీ ఎంఇసిసి ఈసి గ్రూప్లలో విద్య పొందగోరు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నట్లు 22-05-2023 నుండి 07-06-2023 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

వైయస్ గృహకల్పన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గుర్రంకొండ: పట్టణములోని వైయస్సార్ నూతన కాలనీలో మండల జడ్పీటిసి సమ్రీన్ ముక్తియార్ గురువారం నూతనంగా నిర్మించుకున్న అహ్మద్ భాష వైయస్సార్ గృహకల్పన ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానంలో భాగంగా ప్రతి పేదవానికి గృహకల్పన నిర్మాణమే ప్రధానదయంగా నేడు నిర్మించారని పేదలకు నవరత్నాలతో న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షే మ పథకాలే శ్రీరామరక్షణగా జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికలలో విజయం చేకూరుస్తాయన్నారు.

మృతుని భార్యకు సీఎం సహాయ నిధి

విశాలాంధ్ర -గుర్రంకొండ: పట్టణంలోని ఇంద్రమ్మ కాలనీకి చెందిన పటాన్ హమీద్ 30 సంవత్సరాలు గత మూడు నెలల క్రితం మార్కెట్ యార్డ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో హామీ అక్కడికక్కడే మృతి చెందాడు గురువారం వారి భార్య మౌలానికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆమెకు అందించారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ముక్తియార్ సమ్రీన్ కంద్రిక సర్పంచ్ రోనాక్‌బాష ఆజం పాల్గొన్నారు.

పథకాలు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన అభి వృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరుసుగా మూడో ఎడాది గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. 2024 ఎన్నికలలో గెలుపుకు కృషి చేయాలన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందడం వలన ప్రభుత్వ ఆశయం నెరవేరిందన్నారు. ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు, సర్పంచ్ ఆనాల చెంగల్ రెడ్డి, రమణారెడ్డి, నగిరిపాటి మణి, వాలంటీర్లు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

కమనీయం శ్రీవారి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మండలంలోని గట్టు గ్రామంలో వెలిసిన ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను , ముత్యాలు తలంబ్రాలను మాజీ టీటీడీ సభ్యులు ఆలూరు సుబ్రహ్మణ్యం దంపతులు ఊరేగింపుగా తీసుకువెళ్లి ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించారు వేద పండితుల మంత్రోత్స చరణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది గట్టు గ్రామం తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు తిలకించారు నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఆ తర్వాత గరుడ సేవ కార్యక్రమం జరిగింది.

ఇంటర్నెట్ షిప్‌లో పాల్గొన్న మిట్స్ కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు బి.టెక్ చివరి సంవత్సరము ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న జితేంద్ర ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థ డి.ఆర్.డి.ఓ హైదరాబాద్ లో ఇంటెర్న్‌షిప్ లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. జితేంద్ర ఇంప్లిమెం టేషన్ ఆఫ్ జి.పీ.ఎఫ్, కంపాస్ ఇన్ డ్రోన్ ఆంటిన్నా ట్రాకర్ పై హైదరాబాద్ లోని డి.ఆర్.డి.ఓ (ఆర్.సి.ఐ) లో డి. సునీల్ అర్చన, సైంటిస్ట్ -'బి' ఆధ్వర్యం లో నెల రోజుల పాటు ఇంటెర్న్‌షిప్ లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసినట్లు ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ డి.ఆర్.డి.ఓ లో ఇంటెర్న్‌షిప్ రావడం ఎంతో గర్వ కారణం అని, ఈ విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌద రి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

సరిహద్దు రాళ్లు పాతే కార్యక్రమం వేగవంతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ అద్వర్యంలో మండలంలోని రాఘవరాజుపురం గ్రామ పంచాయతీలో జగనన్న భూ హక్కు భూరక్ష పథకంలో భాగంగా మొదటి విడత రీ సర్వే పూర్తి అయిన గంగరాజుపురం భూములలో 361 సరిహద్దు రాళ్లను పాతేరు.రెండవ విడత 144 రాళ్లు పాతే కార్యక్రమం తాహాశీల్దారు బి రామమోహన్ వేగవంతం చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన గడువు లోగా పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన సరిహద్దు రాళ్లు పాతే కార్యక్రమం కొనసాగిస్తున్నామని తాహశీల్దారు పేర్కొన్నారు. రాళ్లు పాతడం వలన భూ వివాద సమస్యలు లేకుండా పోతాయని తాహాశీల్దారు పేర్కొన్నారు.సరిహద్దు రాళ్లు పాతే కార్యక్రమానికి స్థానిక రైతులు కూడ సహకరించాలని కోరారు.రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు మానస,ఆర్ఐ రాజశేఖర్, మండల సర్వేయర్ సుదర్శన్, విఆర్ఓ నిరంజన్ సంబంధిత రైతులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గంలోని ఓబులవారి పల్లి మండలం జ్ఞానం పల్లి ఇంటి స్థలాల హద్దులు పైన మరి యు పుల్లంపేట మండలం కొత్తపల్లి గ్రామాన్ని రోడ్డు సమస్య పైన రాజంపేట సబ్ కలెక్టర్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సుమారుగా 150 మంది తో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య రాజంపేట నియోజకవర్గం కార్యదర్శి శివరామకృష్ణదేవరా, రాజంపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఓబులవారిపల్లె మండల కార్యదర్శి నాగమ్మ పుల్లంపేట మండల కార్యదర్శి సల్వం కుమార్ డి హెచ్ పి ఎస్ ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు రాజంపేట సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ మహిళా సమైక్య మండల నాయకురాలు నరసమ్మ మరియు ఓబులవారిపల్లి జ్ఞానం పల్లి గ్రామస్తులు పుల్లంపేట కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుండి మడిచేటమ్మా తిరణాల

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ జీకే రాచపల్లి సమీపంలో వెలసిన మడితేటమ్మ చిన్నకమ్మ పెద్దక్కమ్మ తిరుణాల నేటి నుండి ప్రారంభం ఉదయం నుండి పూజలు, హోమాలు, ఉంటాయని అన్నారు అలాగే తిరుణాల మహోత్సవంలో భాగంగా తాడు లాగుడు పోటీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తిగల యువత పాల్గొనాలని మొదటి బహుమతిగా రెండు పొట్టెండ్లు రెండోవ బహుమతిగా ఒక పొట్టేలు పొట్టేళ్ల పందెంలో పాల్గొన్న ప్రతి టీమ్ కు1000 రూపాయలు బహుమానం అన్నారు.

సీఎం జగన్ పేదవాడిననడం హాస్యాస్పదం

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: పేద పలుకుల పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకానికి ఇవ్వవలసిన బకాయిలు దాదాపు 1000 కోట్లు పైగా చెల్లించకుండా ఆరోగ్యశ్రీ కింద ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్య సిబ్బంది, డాక్టర్లు ఆందోళన చెంది చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తే కానీ మేము ఆరోగ్యశ్రీ సేవలు అందించలేమని చెప్పే స్థితికి వచ్చారంటే ఈయనకు పేదల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ పేర్కొన్నారు. నవ రత్నాల సంగతి ఏంటో కానీ నవనిర్మాణాలైతే బెంగళూరు, తాడేపల్లి, ఇడుపులపాయ, కడపలో, హైదరాబాదు లోటస్పాండ్, ఇలా తొమ్మిది కోటల నిర్మించి జీవిస్తూ ఉండే జగన్మోహన్ రెడ్డి నిజంగానే పేదవాడు అని ఎద్దేవా చేశారు. సీబీఐకి సీఎం జగన్ నిజమైన దత్తపుత్రుడన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగాలు నాయకులు అడపా సురేంద్ర, ఐటీ విభాగ నాయకుల జగదీష్, లక్ష్మీపతి, జనార్ధన్, రెడ్డమ్మ, సనావుల్లా గ్రానైట్ బాబు, శంకర, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సంక్షేమ పథకాలే నిదర్శనం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సంక్షేమ పథకాలు లే నిదర్శన మని రాయచోటి నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ అల్లా బకాస్ సీఎల్పీ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ ఈనెల 20వ తేదీన కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ సిద్ధరామయ్య కి అభినందనలు తెలియజేశారు. కర్ణాటకలో అధికార బిజెపి కుట్రలను ఎత్తుకుడలను కర్ణాటక రాష్ట్ర ప్రజలు అభిమానముతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుకు చేయుటకు నిరంతరం కృషిచేసిన కర్ణాటక పి సీ సీ అధ్యక్షులు డీ.కే శివకుమార్ కి అభినందనలు, తెలియజేశారు. అదే తరుణంలోనే ఆంధ్ర రాష్ట్రంలో కూడా 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ,500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ , రైతులకు 3 లక్షల రూపాయల వరకు రుణమాఫీ, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు అనుసంధానం లాంటి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి సి డెలిగేట్ ఎస్ఎండి గౌస్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఖదీర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులాల బిల్లులు చెల్లించాలి

విశాలాంధ్ర - రామాపురం : రామపురం మండలంలో మినీ గోకులాలు కట్టించుకున్న లబ్ధిదారులకు బిల్లును రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు 2019వ సంవత్స రంలో రైతులకు సంబంధించి తమ ఇండ్లలో ఆవులు బరెలు వంటివి ఉంటే వాటికి నీడను కల్పించేందుకు మినీ గోకులాల పేరుతో షెడ్లను ఏర్పాటు చేసుకునేం దుకు ప్రతిపాదనలు పంపారు వాటిలో మినీ గోకులాలు పెద్ద గోకులాలు వంటివి చాలామంది నిర్మించుకున్నారు వాటిలో పెద్ద గోకులాలకు గతంలో కొంతమేర బిల్లులు చెల్లించారు మినీ గోకులాలకు మాత్రం ఎలాంటి బిల్లులు చెల్లించలేదు ఒక్కొక్క గోకులానికి లక్ష 50 వేల రూపాయలు చెల్లిస్తామంటూ గతంలో ప్రకటించారు అయితే రైతులు ఆ గోకులాలను పూర్తి చేసుకున్న ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని కొందరు రైతులు జిల్లా కలెక్టర్కు వినపతి పత్రం సమర్పించారు మండలంలో దాదాపుగా 20 నుంచి 30 వాటికి బిల్లులు రాలేదని కొందరు రైతులు తెలిపారు.

ఆస్తి గొడవలతో విషం తాగి వృద్ధ దంపతుల ఆత్మహత్య

తమ్ముడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని మనస్థాపం- ఆత్మహత్య చేసుకున్నవారిది తంబళ్లపల్లె మండలంగా నిర్ధారణ

సివిల్ మెటర్లో తల దూర్చి పోలీసులు వేధించారన్న దానిలో వాస్తవం లేదు: డి.ఎస్.పి

విశాలాంధ్ర-మదనపల్లి :అన్నదమ్ములతో తలెత్తిన ఆస్తి గొడవల కారణంగా విషం తాగి వృద్ధ దంపతుల ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లి అనప గుట్టలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ప్రతి కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తంబళ్లపల్లి మండలం గుండుపల్లి పంచాయతీ, మొరుసువాని బురుజు పల్లికి చెందిన గుట్టపాలెం నరసింహులు నాయుడు70, పదేళ్ల క్రితం బ్రతుకు తెరువు నిమిత్తం భార్య వెంకటసుబ్బమ్మ60తో కలిసి తన ముగ్గురు పిల్లలతో మదనపల్లి అనప గుట్టకు వచ్చి స్థిరపడ్డాడు. వృద్ధులు చిల్లర దుకాణం నిర్వహిస్తూండగా, పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని అదే ప్రాంతంలో వేరు వేరుగా కూలి మగ్గాలు నేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నరసింహులు నాయుడు తన తమ్ముళ్ళు చిన్న నరసింహులు నాయుడు, అప్పలనాయుడుకు వారసత్వ ఆస్తిని తమ్ముళ్లకు బాగ పరిష్కారాలు చేయలేదని రెండేళ్లుగా వేధిస్తున్నాడని మనస్థాపంతో అప్పలనాయుడు అన్న నరసింహులు నాయుడు పై తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఈ నెల 17న ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై పోలీసులు నరసింహులు నాయుడుకు ఫోన్ చేసి స్టేషన్కు వచ్చి భూ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. అయితే తాను తన భార్య అనారోగ్యంతో ఉందని, చికిత్సలు చేయించుకుని తిరిగి వస్తానని కొంత వ్యవధి అడిగాడు. పోలీసులు అందుకు ఒప్పుకోక పోవడమే కాకుండా స్టేషన్కు వచ్చి సమాధానం చెప్పాలని ఫోన్ చేయగా మనస్థాపం చెందడం, అప్పటికే భార్య అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడం ఆస్తి రాసిస్తానని అప్పల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేకపోవడం, ఆస్తి రాసివ్వడానికి మనసు ఇష్టపడక దంపతులు ఇద్దరూ తను ఉంటున్న ఇంటిలోనే కూల్ డ్రింక్ లో విషం కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న రెండవ పట్టణ పోలీసులు. ఘటన స్థలాన్ని పరిశీలించి ఆత్మహత్య చేసుకున్న వారిది తంబళ్లపల్లె మండలంగా నిర్ధారణకు వచ్చారు. అయితే సివిల్ మ్యాటర్లో పోలీసులు తల దూర్చి వేధించారన్న దానిలో వాస్తవం లేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలో వాస్తవం లేదని డి.ఎస్.పి కేశప్ప కొట్టి పరేశారు. అన్నదమ్ముల ఆస్తి గొడవల కారణంగానే వృద్ధ దంపతులు మదనపల్లిలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారని మీడియా సమావేశంలో డిఎస్పీ తెలిపారు. మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఏకో టూరిజం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రామాపురం : గువ్వల చెరువు ఘాట్ రోడ్డులో జరుగుచున్న ఏకో టూరిజం పనులను ఫారెస్ట్ అధికారులతో కలసి శుక్రవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్‌లో శివాలయం ఎదురుగా ఓల్డ్ ఫారెస్ట్ బంగ్లా సమీపంలో జరుగుచున్న ఎకో టూరిజం పనులను, ట్రెక్కింగ్ స్పాట్ తదితర అభివృద్ధి పనులను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గువ్వల చెరువు ఘాట్ లో జరుగుచున్న ఎకో టూరిజం అభివృద్ధి పనులలో భాగంగా చిల్డ్రన్స్ పార్క్, గెస్ట్ హౌస్, వాహనాల పార్కింగ్ తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు ను ఫోన్ ద్వారా ఎంఎల్ఏ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి సందీప్ రెడ్డి,మండల కన్వీనర్, మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు శివయ్య, రఘురాం, వెంకట రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి,ఎఫ్ ఆర్ ఓ బాల సుబ్రమణ్యం, ట్రైనీ ఎఫ్ ఆర్ ఓ కళావతి, డిఆర్ఓ ఓబులేసు, ఎఫ్ ఎస్ ఓ షకీల్,ఎఫ్ ఈ ఓ బాష తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- సుండుపల్లె : జూన్ 27 నుండి 30వ తేదీలో జరిగే ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మూడవ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎర్రపరెడ్డి అజయ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యర్రపురెడ్డి అజయ్ రెడ్డి మరియు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇప్పటికీ గిరిజనులు అడవి తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని..గిరిజన భాష సంస్కృతి సాంప్రదాయాలపై అనునిత్యం ఆదిపత్య భావాజాల పెత్తనం రోజు రోజుకు పెరిగిపోతుందని తద్వారా గిరిజన సాంప్రదాయాలు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగే మూడవ రాష్ట్ర మహాసభలలో గిరిజన ఆర్థిక స్థితిగతులపైన ఒక నిర్దిష్టమైన అజెండాతో ముందుకు పోయే విధంగా దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు గిరిజనులు వేలాదిగా తరలిరావాలి పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి కోటేశ్వర రావు, అఖిల భారత యువజన సమాఖ్య మండల అధ్యక్షులు ఏ జిల్లా అరుణ్, ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయుల సంఘం నాయకులు పల్లం చందు తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో యువకుడి దారుణ హత్య

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో యువకుడి దారుణ హత్య సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై నరసింహుడు కథనం మేరకు వివరాలు.. పట్టణంలోని బాలాజి టాకీష్ పక్కన ఉన్న వీధిలో నివాస ముంటున్న మహ్మదాలీ(35) స్థానిక చిత్తూరు మార్గంలో చికెన్. దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రిస్తుండగా ఒక వ్యక్తి వచ్చి తలుపుతట్టాడు. ఇతను తలుపులు తీసి చూడగానే బయట ఉన్న వ్యక్తి కత్తితో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. కత్తి పోట్లు తాళలేక బాధితుడు కేకలు.. వేయడంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. సంఘటనా స్థలం పోలీసు స్టేషన్కు దగ్గరగా ఉండడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రు న్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటి కే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ: సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సైవివరించారు.

పీలేరు పట్టణ పరిసరాల్లో మహాకాళి లఘు చిత్ర నిర్మాణం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణ పరిసరాల్లో మహాకాళి లఘు చిత్ర నిర్మాణం జరుగుతోంది. మంజుశ్రీ క్రియేషన్స్, మన పీలేరు యూట్యూబ్ ఛానల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ లఘు చిత్రానికి పి.ఆర్ అజీజ్ భాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పీలేరులో డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ సమాజంలో జరుగుతూన్న ఓ వాస్తవ సంఘటనను ఇతివృత్తంగా తీసుకుని, ప్రేక్షకులు, ప్రజలకు ఓ మంచి సందేశాన్ని ఇవ్వాలన్న సదుద్దేశంతో ఈ లఘు చిత్ర నిర్మాణాన్ని మొదలు పెట్టామని చెప్పారు. గత రెండు రోజులుగా ఈ చిత్రాన్ని బోడుమల్లువారిపల్లి, సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కల్లూరు, మొదలగు ప్రదేశాల్లో నిర్మిస్తు న్నట్లు చెప్పారు. మంజుశ్రీ నిర్మాతగా చేపట్టిన ఈ లఘు చిత్రంలో కథానాయకుడిగా అజీజ్ భాయ్, కథానాయకిగా మంజుశ్రీ, ఇతర తారాగణంలో 'ఆల్ ది బెస్ట్' ఖాదర్ బాష, బాబ్జాన్, సిబ్బాల విజయ్, గాయత్రి, మహేష్, యోగేష్, విలన్ శివ తదితరులు ఉన్నారు. త్వరలో నే యూట్యూబ్ ద్వారా విడుదలయ్యే ఈ లఘు చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి ఆదరిస్తా రని, ఆదరించాలని కోరుతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు కోరుతున్నారు.

ఇంటింటా జనసేనకు పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజకవర్గం ఆకేపాడు పంచాయతీలోని రేణింతల,రేణింతల ఎస్సీ ఎస్టీ కాలనీ ,నవోదయ, పలు గ్రామాలలో పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు 94వ రోజు భాగంగా ఈరోజు రేణింతల గ్రామంలోని ప్రజలు ఈ వైసీపీ పరిపాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఇప్పుడు ఉండే ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేసింది లేదు అని ఆ గ్రామ ప్రజలకు వివరించారు. రానున్న 2024 ఎలక్షన్స్ లో జనసేన ను ఆదరించండి మీకు మీ పిల్లల భవిష్యత్తు అన్ని విధాలుగా బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భాస్కర పంతులు, గోపి,పాలిశెట్టి శ్రీనివాసుల, వీర మహిళలు శిరీష ,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధిని వేగవంతంగా పూర్తి చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఏపీ ఎస్పీడీసీఎల్, ట్రాన్స్కో తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పూర్వపు జిల్లాలైన కడప మరియు చిత్తూరులలో ఆయా ఇంజనీరింగ్ శాఖల ద్వారా అన్నమయ్య జిల్లా పరిధిలో చేపట్టిన పనులలో నిర్దిష్ట కాల పరిమితిలో లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ విద్యుత్ ఇరిగేషన్ శాఖల ద్వారా అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రతిపాదించిన పనులు, అనుమతులు మంజూరైన పనులు, పూర్తి చేసిన పనులు పెండింగ్ పనులు, పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమావేశం నిర్వహించేలోగా వందశాతం బిల్స్ అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణాలకు సేకరించిన భూములకు సంబంధించిన నిర్వాసితులకు పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్.హెచ్ 440, ఎన్.హెచ్ 42 జాతీయ రహదారుల భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు అంశంపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. రాయచోటి- వేంపల్లి ఎన్.హెచ్-440 కొరకు 50 ఎకరాలు, ములకల చెరువు-మదనపల్లి ఎన్.హెచ్-42కు 45 ఎకరాలు భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. ఈ మేరకు సేకరించిన భూములకు సంబంధించి నిర్వాసితులకు ఈ నెలాఖరులోగా పరిహారాన్ని త్వరితగతిన చెల్లించాలన్నారు. ఎన్హెచ్ 440, ఎన్హెచ్ 42 లలో ఎంత భూసేకరణ జరిగింది, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి తగు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్యుత్, జాతీయ రహదారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. మొదటగా వెలుగు సిబ్బంది అయిన యం. స్వీటీ గారు మాట్లాడుతూ గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే ను మే 2012లో స్థాపించబడి నదనీ , ప్రతి సంవత్సరం మే నెల 3వ గురువారం గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే గా జరుపుకుంటున్నాం అని తెలిపారు. ఈ గ్లోబల్ యాక్సెసిబిలిటీ అంటే "డిజిటల్ ప్లాట్ ఫారంను తెలుసుకో వడానికి ప్రతి ఒక్కరికీ అంటే దివ్యాంగులకు, వృద్ధులకు, సాధారణమైన వ్యక్తులకు ఒకే విధమైన సమానమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికతను అందుబాటులో ఉంచడం అనేది ఈ రోజు యొక్క ముఖ్య ఉదేశ్యం అనీ , సాంకేతికత ఒక అద్భుతమైన విషయం అని శీఘ్ర శోధనతో, మనకు కావలసిన దాని గురించి మనకు అవసరమైన మొత్తం సమాచారాన్ని కనుగొనవచ్చు అనీ వెబ్సైట్లు, వీడియో, ఆడియో , సోషల్ మీడియాతో సహా అందరికీ అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన అవసరాన్ని దృష్టి సారిస్తుందని , పరిమిత దృష్టి, వినికిడి లేదా చలనశీలత కలిగిన వ్యక్తులతో సహా సాంకేతికతను తీసుకురావడం, ప్రజలను ఆలోచింపజేసి ప్రజలలో అవగాహన పెంచి , ఒకరికొకరు వారి వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరితో పంచుకోవాలని చాల చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ .భాగ్యలక్ష్మి వెలుగు ప్రిన్సిపాల్ . లీనా కుమారి వెలుగు సిబ్బంది యం. స్వీటీ సోషల్ వర్కర్ యం. గీత పిల్లలు వృద్దులు పాల్గొన్నారు.

జల జాగరణ దీక్షను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-మదనపల్లి: జల జాగరణ దీక్ష చేపట్టడం జరుగుతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకుడు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేయరుల సమావేశంలో బొజ్జా దశరథ రామి రెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి,శ్రీకాంత్ రెడ్డి,అమర్నాథ్ న్యాయవాది,,శ్రీ చందు,బహుజన నాయకులు కొండుపల్లి ఆనంద్,విద్యార్థిమోహన్ నాయకులు వలిపి ఉత్తన్నరైతు నాయకులు వెంకట్రామానా రెడ్డి, మోహన్ రెడ్డి ,సయ్యద్,రఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ఉద్యమ చరిత్రలో మే 31, 2016న నిర్వహించిన సిద్దేశ్వరం అలుగు సాధన ఉద్యమం చారిత్రాత్మకమైంది. ఏ రాజకీయ పార్టీ అండా దండా లేకుండా 30 వేల మందికి పైగా రాయలసీమ ప్రజానీకం స్వచ్ఛందంగా, తమ వాహనాలతో, తమ ఆహారంతో, తమ నీటితో సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనాడు సిద్దేశ్వరం అలుగు ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయాలని, పాలకులు అనేక శక్తులు శతవిధాలుగా ప్రయత్నాలు చేసినా రాయలసీమ ప్రజానీకం మొక్కవోని దీక్షతో అత్యంత శాంతియుతంగా ఉద్యమాన్ని విజయవంతం చేసారు. భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రతిభావంతంగా సాగిన ఈ సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన కార్యక్రమం రాయలసీమలో ఉద్యమ స్ఫూర్తిని నింపింది. పాలకుల నిర్లక్ష్యంతో, ప్రతిపక్ష పార్టీల నిరాదరణతో "వెనుకబడిన" మరింత నిక్కచ్చిగా చెప్పాలంటే "వెనుక పడవేయబడిన" రాయలసీమ సమాజం, సిద్దేశ్వరం ఉద్యమ స్ఫూర్తితో గొంతు సవరించుకుంటూ తన హక్కుల సాధన దిశగా గత ఏడు సంవత్సరాలుగా ముందుకు నడుస్తున్నది. ఈ నేపథ్యంలో సిద్దేశ్వరం ఉద్యమ స్ఫూర్తితో చేపట్టిన అనేక ఉద్యమాల, కార్యక్రమాల ఫలితంగా సీమ సమాజం లో కొంతైనా ముందడుగు వేయగలిగాం. ప్రతి రాయలసీమ పౌరుడు జల దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- 8 మంది లబ్ధిదారులకు రూ 22.14 లక్షల విలువ చేసే చెక్కులు అందచేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 8 మంది లబ్దిదారులకు రూ 22.14 విలువ చేసే చెక్కులు అందించారు. లబ్దిదారుల వివరాలు... గాలివీడు మండలం ప్యారంపల్లె గ్రామం కోటకాడపల్లె కు చెందిన అమరావతి అనసూయమ్మ కు రూ 2. 50 లక్షలు, ముదిరెడ్డి ఈశ్వర్ రెడ్డి కి రూ 6 లక్షలు, లక్కిరెడ్డిపల్లె మండలం బ్రాహ్మణ ఎర్రగుడికి చెందిన చీకటి రానమ్మ కు రూ 1 లక్ష,కొనంపేట కు చెందిన షేక్ ముస్తఫా వలీ కి రూ 5 లక్షలు, పందిళ్ళ ళ్లపల్లె గ్రామం దిన్నెమీద పల్లె కు చెందిన పల్లా వెంకటరమనమ్మ కు రూ 1.40 లక్షలు,లక్కిరెడ్డిపల్లె కు చెందిన కలువల్లి అశోక్ నాయుడు కు రూ 2లక్షలు, రామాపురం మండలం నీలకంఠరావుపేట కు చెందిన గడికోట రామసుబ్బమ్మకు రూ 2 లక్షలు, రాయచోటీ మండలం మాధవరం గ్రామం రెడ్డివారిపల్లె కు చెందిన జరుగు రామ మోహన్ కు రూ 3. 50లక్షలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్ రెడ్డి అందచేశారు.

వేసవిలో జల ప్రసాదం కార్యక్రమం శుభసూచకం

విశాలాంధ్ర-పీలేరు : వేసవిలో జల ప్రసాదం కార్యక్రమని శుభసూచకమని లేబర్ ఆఫీసర్ ఆనంద్ బాబుపేర్కొన్నారు. పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్తంగా శుక్రవారం జల ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినదని వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగ జూటూరు అరవింద్ బాబు మాటలాడుతు పీలేరు నగరంలోని 10 ముఖ్యమైన ప్రదేశాలలో కూలింగ్ వాటర్ క్యాన్స్ ను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా లేబర్ ఆఫీసర్ ఆనంద్ బాబు విచ్చేసి మనం చేసిన జల ప్రసాద సేవను కొనియాడడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమమునకు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పామిడి నాగరాజా డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు జోన్ చైర్మన్ పామిడి జయచంద్ర వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు సెక్రటరీ ఆమూరి శివ పనేష్ ట్రెజరర్ కొత్తమాసి గోవర్ధన్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బరాజ మరియు వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్ ట్రెజరర్ ఆమూరి శంకర్నాథ్ మరియు సభ్యులు సుమంత్ చైతన్య కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

ముగిసిన కార్యశాల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్, కేంద్ర ప్రభుత్వ సంస్థ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో ఈ నెల 15 -19 వ తేదీ వరకూ "ప్రెసిషన్ అగ్రికల్చర్ రిమోట్ సెన్సింగ్ ఆండ్ డ్రోన్ టెక్నాలజీ సస్టైనబుల్ క్రాప్ ప్రొడక్షన్" అనే అంశంపై నేటితో ఈ కార్య శాల విజయంగా ముగిసింది. ఈ కార్య శాలలో రాయలసీమ నుండీ వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అధ్యాపకుల పాల్గొని నేడు వ్యవసాయ రంగంలో ఆధునిక డ్రోన్ టెక్నాలజీ, ప్రోగ్రామింగ్ ప్రేసేషన్ అగ్రికల్చర్ మొదలగు అంశాలలో సందేహాలను నివృత్తి చేసుకున్నారు ఈ కార్య శాల నిర్వహించటం పట్ల కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), తమ హర్షన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానాచర్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి , అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, ఈ సీ ఈ విభాగాధిపతులు శ్రీమతి డాక్టర్ జీ హేమలత గారు, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ఎమ్. వెంకట నారాయణ గారు, సమన్వయకర్త డాక్టర్ అరుణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పీలేరులో విచ్చలవిడిగా భూదందా కొనసాగుతుంది

- భూదందాను లోకాయుక్త విచారణ జరిపి నిర్ధారణ చేసింది
- టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే భూకబ్జాదారుల భరతం పడతాం
- ప్రెస్ మీట్ లో నల్లారి కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో విచ్చలవిడి గా భూదందాకొన సాగుతుందని, భూదందాను స్వయంగా లోకాయుక్త విచారణ జరిపి నిర్ధారణ కూడ చేసిందని టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే భూకబ్జాదారుల భరతం పడతమని,ప్రెస్ మీట్ లో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు.పీలేరు మండలంలో అధికారికంగా భూ దందా సాగుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పీలేరు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ సాగిన భూదందాను లోకాయుక్త విచారణ జరిపి నిర్ధారణ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ దందాలో, అధికార పార్టీ నాయకులు, అధికారులు భాగస్వామ్యం వహించారని లేలిందని ఆయన అన్నారు. నెల రోజుల నుంచి పీలేరులో తిరిగి భూ ఆక్రమణలు ఊపందుకున్నాయని ఆయన అన్నారు. పారిశ్రామికంగా పీలేరును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.కోట్ల ఖర్చు చేసి భూములు సేకరిస్తే ఆ భూములు తామే సేకరించి పేదలకు పట్టాలు ఇచ్చామని ముఖ్యనేతలు. గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ కాలనీల్లో ముందు వరుసతో అధికార పార్టీ నాయకులు ఆక్రమించుకుని పేదలకు నిర్మాణాలకు వీలుకాని స్థలాలను ఇచ్చారని ఆయన విమర్శించారు. జగనన్న కాలనిలో జరుగుతున్న ఆక్రమణలపై విచారణ కోసం లోకాయుక్త కోర్టు ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. ఈ దందాపై స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావిం చగా... ఎంపీ తమ పార్టీకి చెందిన వారు. ఎక్కడా ఆక్రమ ణలకు పాల్పడలేదని, అంద రం ఉత్తములేనని చెప్పడం సిగ్గు చేటన్నారు. తిరుపతి మార్గం లోని నూనెవిత్తుల కర్మాగారం ఆవర ణంలోని 42ఎకరాలు భూము లు, అక్కడున్న జగనన్న లే అవుట్ కష్టాలకు నిలయంగా మారడంతో పాటు ఆ కాలనీలో ఇదే దందా కోన సాగుతోందని. "ఆయన అన్నారు. నాయకులు ఎన్ని పట్టాలు తీసుకుని అమ్ముతు న్నారు. పేదలకు ఎన్ని పట్టాలు ఇచ్చారనే పూర్తి వివరాలు సేకరించి..విచారణ కోరుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు తెదేపా వ్యతిరేకం కాదు.తెదేపా, చంద్రబాబునాయుడు ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, సోమల మండలంలో రెండు, తంబళ్లపల్లె మండలంలో ఒక ప్రాజెక్టు.. నిబంధనలు, వ్యవస్థల సూచనలకు వ్యతిరేకంగా నిర్మాణాలకు దిగడంతో ఈ పనులను ఆపేసి.. రూ. 25 కోట్లు చెల్లించాలని కోర్టు తీర్పు: ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రాంతంలోని నాయకులు చేతగాని తనంతో ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యంగ్ టైగర్ సీనియర్ నాయకులు బాబురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మల్లెల రెడ్డిబాషా,పాల్గొన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డికి ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న అవార్డు

విశాలాంధ్ర-కాశినాయన : కడప జిల్లా కలసపాడు ఆపద్బాంధవ స్వచంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దామా మధుసూదనరావ్ ఆధ్వర్యం లోఈ రోజు నెల్లూరు జిల్లా కావలి యస్వియస్ కళ్యాణమండపమ్ నందు తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గుండె నిపునులు డాక్టర్ యన్ ప్రభాకర్ నాయుడు గౌరవ పెద్దలు పాల్గొని మాట్లాడుతూ స్వచ్చంద సంస్థలు చేసే సేవలు వెలకట్టలేనిదని కొనియాడారు. డాక్టర్ ఆనంద్, నెల్లూరు జిల్లా ఎన్జీవో సంఘమ్ గౌరవ అధ్యక్షులు వెల్ఫేర్ అధికారి యస్ భాష, డాక్టర్ కర్నాటి రోహిత్ , డాక్టర్ మధుసూదన్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సభ్యులు రవి ప్రకాష్, గౌరవ పెద్దలు తదితరులు పాల్గొని బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులును ఘనంగా సన్మానించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో కడప జిల్లా బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ ఐ ఏ హెచ్ వి,ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ 8 లక్షల పైగా విలువ చేసేటివి ఎం ఎల్ ఎ అన్నావెంకట రాంబాబు గారి చేతులమీదుగా డాక్టర్ సూరిబాబుకు అందించారు. బద్వేల్, గిద్దలూరు తాలూకాల్లో ఉండే పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెరగడానికి దాదాపు 80,000 పైగా బ్యాక్ టు ద రూట్స్ వీరవల్లి సుధాకర్ ఆర్థిక సహకారంతో ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేశారు. ఐ ఏ హెచ్ వి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆర్థిక సాయంతో బద్వేలు గిద్దలూరు తాలూకాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్95 ,800 మాస్కులు అందించారు. విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నవచేతనా శిబిరాలు యోగా నిర్వహించారు. యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికి పుస్తకాలు, విద్యా సామాగ్రి అందజేయడం అభాగ్యులకు బోజనాలు బట్టలుఅందించడం వంటి సేవ చేయడం, అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అభాగ్యులకు మెడికల్ ట్రీట్మెంట్ చేయించడం, ఆపరేషన్ చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ దామ మధుసూద నరావు చైర్మన్, దామ రాజ్యలక్ష్మి ట్రెజరర్కి బి యస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొంది నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేల్ తాలూకా ప్రజలు ఆశీర్వదించారు.

మీడియా హక్కులు హరిస్తున్న వైసిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మీడియా ప్రతినిదులపై దాడిని కడప టిడిపి సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నజీర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అవినాష్ రెడ్డి ఆడుతున్న డ్రామాలు కవర్ చేస్తున్న ఏబీఎన్ హెచ్ఎం టీవీ ప్రతినిధులపై దాడి తగదన్నారు. విధి నిర్వహణలో మీడియా ప్రతినిధులు అవినాష్ రెడ్డి కాన్వాయ్ని కవరేజ్ చేయుచుండగా వారిపై అవినాష్ రెడ్డి గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నారన్న వాస్తవాలు మీడియా బయటపెడుతుందనే భయంతో జగన్మోహన్ రెడ్డి ఇలాంటి నాటకాలకు ఆడుతున్నారని అలాగే తెలంగాణ గవర్నర్ తమిళసై కూడా వీరిని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగిందన్నారు. అంటే వీరు దారుణాలు పక్క రాష్ట్రంలో కూడా డిస్టర్బ్ చేసే స్థాయికి ఈ జగన్మోహన్ రెడ్డి తీసుకెళ్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాయన ఉస్మాన్ ఖాన్, బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, డివిజన్ ఇన్చార్జి బండి జయశేఖర్, పటాన్ దౌలత్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అధికంగా ఎండలు

అవస్థల్లో ప్రజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని బ్రహ్మంగారి మఠంలో ఉష్ణోగ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమై ఉదయం 11గంటల నుండే 46.8 డిగ్రీలు ఉష్ణోగ్రత వల్ల ఎండలు అధికం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతు ఇళ్లకు పరిమితం కావడంతో వడగాలులులకు వృద్ధులు, చిన్నపిల్లలు, బాలింతలు ఉక్కపోతకు అల్లాడుతున్నారు. దీంతో పాటు విద్యుత్ కోతలు ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి, రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారాయి. ఏ వైపు ఉక్కపోత మరోవైపు వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే 3రోజులు కూడ ఎండలు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు.

మామిడిలో ఫ్రూట్ కవర్ల వాడకం ద్వారా పురుగులు , తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర -కలికిరి : శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని నిమ్మనపల్లి మండలంలోని వెంగంవారి పల్లిలో కె.నరసింహులు గుప్తా మామిడి తోటలో పండుగ యాజమాన్యంపై క్షేత్ర పరిశీలనలో భాగంగా గత నెలలో మామిడికాయల కట్టిన ఫ్రూట్ కవర్లు తీసి ఫ్రూట్ కవర్లు కట్టిన కాయలు మరియు ఫ్రూట్ కవర్లు వాడని కాయలకు గల తేడాలను రైతులకు తోటలో శాస్త్రవేత్తలు వివరించారు. ఫ్రూట్ కవర్లు కట్టిన కాయలకు ఎటువంటి పురుగులు తెగుళ్ల ఆశించకుండా కాయ నాణ్యంగా ఉండడం గమనించారు. ఫ్రూట్ కవర్లు వాడని కాయలకు తామర పురుగు ,కాయ తొలుచు పురుగు ,మసిమంగు ఆశించిందని తెలిపారు. రైతు కే.నర్సింహులు గుప్తా మాట్లాడుతూ ఫ్రూట్ కవర్లు వాడిన కాయలు నాణ్యత అధికంగా ఉండడం వలన కాయలకు అధిక ధర మరియు అధిక లాభం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్త వై. పీరు సాహెబ్ సస్యరక్షణ విభాగం, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి శ్రీకాంత్, విహెచ్ఏ కృష్ణవేణి, రైతులు .పాల్గొన్నారు.

ఐటా జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్(ఐటా) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవ దం కోసం ఎన్నికలకు పరిశీల కులుగా ఐటా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్, జాతీయ కార్యదర్శి ఎస్.షాకీర్ హుస్సేన్ హాజరైనారు. ఈ సందర్భంగా స్థానిక బెల్లంమండి వీధిలోని మద్రస జహరాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘం ఐటా అని, ఇది ఉపాధ్యాయుల హక్కుల గురించే కాదు బాధ్యతల గురించి కూడా ఉపాధ్యాయులకు పదే పదే గుర్తు చేసే సంఘమని తెలియజేశారు. ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే ప్పుడే వారు ఆదర్శ ఉపాధ్యాయులు అవుతారని జాతీయ కార్యదర్శి తెలియజేసినారు. జిల్లా నలుమూలల నుండి హాజరైన ఉపాధ్యాయులు ఎస్.నజీర్ బాషని జిల్లా అధ్యక్షు నిగా ఎస్.అబ్బాఅలీని జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షుడు గోస్ మోహిద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎఫ్.ఏం.ఖాదర్, ఎస్. అహమ్మద్ అలి, జాయింట్ సెక్రటరీలుగా బి. ఫక్రుద్దిన్, ఎస్.జుబైర్, కోశాధికారిగా ఎస్.అబ్దుల్ కలాం ఎన్నికయ్యారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని సుందరయ్య నగర్ నందు దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమనిర్మాత తొట్టతొలి ప్రతిపక్షనేత నేత కమ్యూనిస్టు గాంధీ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు నిరంతరం పేదల కోసం వారి హక్కులకోసం జీవితాంతం నిర్విరామంగా కృషి చేసిన మహామనీషి సుందరయ్య ని కొనియాడారు.నాటికి నేటికి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లినఒకే ఒక్క నిరాడంబర ప్రజా నాయకులు సుందరయ్య ని వారు తెలిపారు. ప్రజా ఉద్యమం కోసం బిడ్డలను సైతం వద్దనుకొని కడవరకు నిలబడ్డారని, దేశంలో కూలీల కోసం మొట్ట మొదటసంఘం ఏర్పాటు చేశాడని వారు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనిపోరాటం నాజన్మ హక్కని ఎలుగెత్తి చాటాడని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి అన్యాక్రాంతం అయిన లక్షలాది ఎకరాల భూములు రజాకార్ల నుండి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాడని వారు కొనియాడారు. జీవితమంతా తాను నమ్మిన మార్క్సిస్టు సిద్ధాంతం కోసం పనిచేశాడని, తన యావదాస్తిని పార్టీకోసం రాసిచ్చిన,నిస్వార్థ ప్రజా నాయకులు వారని వారు గుర్తుచేశారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలని అసించాడని, బ్యాంకులు, పరిశ్రమలు, రైళ్లు, స్టేషన్లు మొదలగు ప్రభుత్వ సంస్థలు జాతీయం చేయాలని వారు ఆనాడే చేప్పాడని, నదీజలాల సమస్యకు పరిష్కారం ఆనాడే సూచించాడని వారు అన్నారు. సుందరయ్య కలలు గన్న గ్రామ స్వారాజ్యంకోసం మనందరం కృషి చేయాలనివారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ ,లక్ష్మి దేవి, పోలయ్య, బిబి, మున్ని, కళావతి ,హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

కడప రిమ్స్ను పరిశీలించిన నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా కడప రిమ్స్ ఆస్పత్రిని ఏపీ అడ్వైజర్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ పి.నాగార్జునరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రిమ్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుతో ఆసుపత్రికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన సౌకర్యాల గురించి ఖాళీగా ఉన్న పోస్టుల గురించి వివరాలు తీసుకున్నారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ వార్డులను సర్జికల్ వార్డును పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది పనితీరును భోజన వసతులను అన్నీ కూడా అడిగి తెలుసుకొన్నారు. పేషెంట్లు కూడా డాక్టర్స్ నర్సులు బాగా చూస్తున్నారని చెప్పడం జరిగింది. గత చంద్రబాబు పాలనలో ఆరోగ్యశ్రీ సంబంధించి 1044 కు జబ్బులకు మాత్రమే ఉన్నాయని ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆరోగ్యశ్రీకి సంబంధించి 2154 కొత్త జబ్బులకు ఆరోగ్యశ్రీలో కలపడం జరిగిందని మొత్తం 3200 రకాల జబ్బులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని మొదటిసారిగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేపట్టడం జరిగిందని ఆయన తనయునిగా ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్యపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని 108, 104 కు మరిన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని మరి రాబోయే 2024 లో కూడా సీఎం జగన్ వస్తారని పి.నాగార్జునరెడ్డి అన్నారు.

జగన్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అధికమయ్యాయి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సహకారంతో రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అధికమయ్యాయని రాష్ట్ర టీడీపి కార్యదర్శి గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి అమ్మగాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని జగన్ రెడ్డి నివాసం పక్కనే గంజాయి అమ్ముతున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. పేదల జీవితాల ను నాశనం చేశారని యువతకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉద్యోగాలు ఇవ్వలేదు గాని గంజాయి మాత్రం ఫుల్లుగా ఇస్తున్నారు అన్నారు గంజాయి వల్ల వైసీపీ ప్రభుత్వానికి 35 వేల కోట్లు అందింది అన్నారు. ఒకపక్క రాష్ట్రంలో మైనింగ్ మాఫియా కూడా పెట్రేగి పోయిందన్నారు ఒకపక్క సిమెంటు వల్ల 12 వేల కోట్లు దోచుకున్నారని సెంటు పట్టా పేరుతో 7000 కోట్లు కొట్టేసారని రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతున్నదని దీని ద్వారా 7000 కోట్లు కొట్టేసారని అన్నారు. సెటిల్మెంట్లలో చూస్తే వైసిపి నాయకులు నెంబర్ వన్ అని సేవలో మాత్రం లాస్ట్ అని అన్నారు జగన్మోహన్ రెడ్డి గారికి పేదవాడు అంటే పడదని పేదవారితో వెటకారం చేస్తారని అన్నారు. ఆయన వేసుకునే చెప్పులు తాగే నీళ్ల వేసుకున్న చొక్కా చాలా ఖరీదైనవి అని దేశంలో అన్ని ముఖ్యమంత్రులు కంటే ధనవంతుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ కష్టాలు: టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని అందులో భాగంగా ఈ వేసవిలో పేద ప్రజలు కరెంటు కష్టాలు ఉన్నాయని ప్రతి పేద వాడి మీద కరెంటు చార్జీల బాదుడే బాదుడు వైసిపి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి. రైతులు పేద ప్రజలు కరెంటు కోతలతో వేసవిలో అల్లాడుతుంటే ఆయనకు మాత్రము ఖరీదైన భవనాలలో ఏసీలు వేసుకొని ఖరీదైన చెప్పులను వేసుకొని జీవనాన్ని సాగిస్తున్నాడని ఆయన నిర్మించుకున్న సాక్షి మీడియాలో మాత్రం తెలుగుదేశం పార్టీ నాయకులను విమర్శించడానికి పనిగా పెట్టుకున్నాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో వేసవిలో కరెంటు కోతలు ఉన్నాయని అబద్ధపు మాటలతో ప్రజలను మభ్య పెట్టే విధంగా ఆయన పత్రికలలో మీడియాలలో కథలు కథనాలుగా చిత్రీకరిస్తున్నారని అలాంటి వాటిని ప్రజలు గాని రైతులు గాని నమ్మే స్థితిలో లేరని మా నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ హయాములో వేసవి కాలంలో కరెంటు కోతలనేవి లేకుండా ప్రజలు రైతుల మీద కరెంట్ చార్జీల బిల్లును పెంచకుండా ఆయన ఐదు సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషాలతో ఉన్నారని అమీర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సిఎస్ నాసర్ అలీ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి.. సంక్షేమమే అజెండా..

- మీడియా సమావేశంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పాలనను సాగిస్తు న్నారని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, అన్నమయ్య జిల్లా రాయచోటి అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాయచోటిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు వ్యక్తిగత దూషణలపై శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన బాబు తన పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇవి అని చెప్పుకోలేని తండ్రి, తనయులు రోడ్డెక్కి రాష్ట్రంలో అలజడులు సృష్టించే కార్యక్రమానికి దిగజారారన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కొత్త కొత్త సమస్యలతో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని దక్కించుకున్న జగన్మోహన్ రెడ్డి పై వ్యక్తిగతంగా దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు.

వాలంటీర్ వ్యవస్థ ఆదర్శనీయం

నగర మేయర్ కె.సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేదిశగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ఇప్పుడు దేశానికే ఆదర్శ వంతంగా మారిందని... కడప నగర మేయర్ కె. సురేష్ బాబు ప్రశంసించారు. శుక్రవారం నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన.. కడప నగర సచివాలయ వలంటీర్లకు సేవా పురస్కార ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ సురేష్ బాబుతో పాటు ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జేసీ గణేష్ కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా... నగర మేయర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ సక్రమంగా చేరుస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సేవలను అభినందిస్తూ వారిని సత్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ప్రభుత్వ సేవలు అందించిన వారిని గుర్తించి మూడు సేవా విభాగాల ద్వారా.. వారిని అభినందించడంతో పాటు ప్రోత్సాహక నగదు బహుమతి, బ్యాడ్జీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందించి ఘనంగా సత్కరించడం ద్వారా.. వారిలో మరింత నూతనోత్సాహాన్ని నింపుతోందన్నారు. కడప నగర పరిధిలో వారి సేవలకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి 1452 మంది వలంటీర్లను "సేవా మిత్ర" పురస్కారంతో, 15 మంది వలంటీర్లను "సేవా రత్న" పురస్కారంతో పాటు 5 మందిని "సేవా వజ్ర" అవార్డులతో సత్కరించటం జరుగుతుందన్నారు. జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లక్ష్య సాధన దిశగా.. ప్రజల చెంతకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత వాలంటీర్లదేనన్నారు. ఈ పురస్కార కార్యక్రమంలో.. డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు డివిజన్ ఇంఛార్జిలు, ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, తహశీల్దార్ శివ రామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రమణ రెడ్డి, కెఎంసి మేనేజర్ హిదాయతుల్లా, సచివాలయం సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

మితిమీరిన లోడులే ప్రమాదానికి కారణం

- ప్రైవేట్ కోడ్ వుంటేనే లైసెన్స్
- మదనపల్లి రవాణా శాఖ అధికారులు పై వెల్లువెత్తుతున్న విమర్శలు

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మదనపల్లి,తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయి .అయితే వాహనాలలో నిర్ణీత సంఖ్య కంటే ప్రయాణికులను ఆటోలలోనూ, గూడ్స్ వాహనాలలో ను ప్రయాణాలకులను ఎక్కించుకోవడం ప్రమాదాలకు కారణం అవుతుందని పలు ప్రమాదాలు సూచిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల సైతం ఇద్దరి కన్నా ఎక్కువగా ద్విచక్ర వాహనాల్లో వెళ్తూ ప్రమాదాలకు గురికావడం సర్వ సాధారణంగా కనిపిస్తుంది. అయితే రోడ్లపై వాహనాల , ప్రయాణికుల సంఖ్య తదితర విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన రవాణా శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడంతోనే ప్రమాదాలు జరగ దానికి మూల కారణమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు కార్యాలయాలు వదిలి బయటకు రాకపోవడం వచ్చిన మామూలు పుచ్చుకొని వెన్ను తిరగడంతో ప్రవేటు వాహనదారులు ఇష్టానుసారం ప్రయాణికులను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు ఆర్టీసీ ఆదాయం సైతం ప్రైవేటు వాహనాల వలన భారీగా నష్టం వాటిల్లుతోంది వీటిని కట్టడి చేయాల్సిన రవాణా శాఖ అధికారులు గుట్టు చెప్పుడు కాకుండా 15 రోజులకు లేదా నెలకు ఒక మారు ఏదో ఒక మార్గంలో వెళ్లి మామూలు దండుకుంటున్నారని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి గతంలో రవాణా శాఖ అధికారులు ప్రధాన మార్గాలలో విస్తృతంగా పర్యటిస్తూ లైసెన్స్ లేని వాహనాలను నిందిత సంఖ్య కంటే ఎక్కువ మందితో వెళుతున్న వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసి జరీమానాలు విధించేవారు అయితే ఇటీవల అందుకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలతో రవాణా శాఖ అధికారులు కుమ్మక్కై సొంత ఆదాయంపై దృష్టి సారిస్తూ ఉండడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో లైసెన్స్ కోసం వెళ్లే వారికి డ్రైవింగ్ వచ్చా లేదా అన్నదానికంటే కూడా వారు నియమించుకున్న ఏజెంట్ లో ద్వారా సీక్రెట్ కోడ్ నెంబర్ వచ్చిందా లేదా అని చూసుకుని లైసెన్సులు మంజూరు చేస్తున్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతుంది ఎవరైతే ఆ సీక్రెట్ ఏజెంట్ల వద్దకు వెళ్లి మామూలు మొట్ట చెప్పి కోడ్ నెంబర్ రవాణా శాఖ కార్యాలయంలో ఇస్తారో వారికి తక్షణం లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు వినబడుతుంది నిజాయితీగా ఏళ్ల తరబడి మంచి నైపుణ్యత గల డ్రైవింగ్ కలిగి ఉన్న అధికారులు ముందు చక్కగా వాహనాలు నడిపిన సీక్రెట్ కోడ్ నెంబర్ లేకపోతే లైసెన్సులు లైసెన్స్ మంజూరు చేయకుండా తిప్పి పంపుతున్నారని నిజాయితీగల బాధిత డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై రవాణా శాఖ ఉన్నతాధికారులు మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో జరుగుతున్న తంతును రవాణా శాఖ అధికారుల పనితీరును తనిఖీ చేస్తే మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని పలువురు చెబుతున్నారు.